# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.

పాఠకులకు దీపావళి శుభాకాంక్షలు



DEEPAVALI GREETINGS TO ALL

TFAS Home Page: www.tfas.net

Bulk Rate
US Postage
PAID

Address Service Requested

October/November 2000

# ABSON
# IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral,
Goldstone, Jade & Semi-Precious Beads,
Readymade Semi-Precious Stone
Necklaces ... and much, much more!
You are invited to come and visit our
new showroom and

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*




1096/977

## From the President October/November 2000

తెలుగుజ్యోతి పాఠకులకు,

దీపావళి శుభాకాంక్షలు. దీపావళి పత్రికను సకాలములో మీకందజేస్తున్నాము. తదుపరి సంచిక సంక్రాంతికి విడుదలవుతుంది.

ఈసారి దీపావళి కార్యక్రమం ఆదివారం జరుపుతున్నాము. శనివారాలు కావాలని కొందరు, ఆదివారాలు సౌకర్యమని మరికొందరు, పిల్లల కార్యక్రమాలకు ప్రాధాన్యతనివ్వమని కొందరు, మరీ పిల్లలచేష్టలు కాకుండా క్వాలిటీ పెంచమని కొందరు, భోజనం ముఖ్యమని కొందరు, స్నాక్స్ యిస్తే చాలునని కొందరు, కార్యక్రమం మధ్యలో విరామం అవసరమని కొందరు, ప్రోగ్రాం మూడు గంటలకు మించకూడదని మరికొందరు, యిలా అన్నిరకాల అభిప్రాయములను సేకరించి - వీలయినంతవరకు అందరినీ తృప్తి పరచాలని ప్రయత్నిస్తున్నాము.

గత 2-3 సంవత్సరములలో ఇండియా నుంచి బట్వాడా అవుతున్న యువతరంలో, ఎంతోమంది లలితకళలలో ప్రవేశమున్నవారున్నారు. వారికి కూడా మన పిల్లలతో సమానంగా అవకాశం యివ్వాలికదా! గుడిలో ఆడిటోరియంలో వసతిగా లేనందున, యీ సారి సంక్రాంతి కార్యక్రమం పెద్దస్కూలులోనే జరుపబోతున్నాము. 2001 జనవరి 14న సంక్రాంతి కార్యక్రమం. ప్రత్యేకించి పిల్లల కార్యక్రమంగా కేటాయించడమైనది. ఉత్సాహమున్న పిల్లలందరూ పేర్లను నమోదు చేయవలసినదిగా ప్రార్థన.

తెలుగుజ్యోతి పత్రికకు ప్రవాసాంధ్రుల రచనలు చాల ముఖ్యం. వీలయితే తెలుగులో టైపుసెట్ చేసి పంపుతే చాల సౌకర్యంగా ఉంటుంది.. కంప్యూటరులో తెలుగులిపిని ఉపయోగించడం చాలా సులభం. పత్రిక సకాలంలో విడుదల కావాలెనంటే ఈ విషయంలో వాలంటీర్లు కావాలి.

రాగల సంవత్సరములో క్రొత్త కార్యక్రమములు జరుపేందుకు ఎవరికన్నా చక్కని ఆలోచనలుంటే మీ అభిప్రాయములను మాకు తెలియజేయండి. అదీగాక త్రైరాష్ట్రములలోని తెలుగువారి పురోగతికి ఉపయోగకరమైన యువజన, సాంఘికావసర ప్రాజెక్టులను కూడ చేపట్టవలెనని మా సంకల్పం. ఈ విషయంలో కూడ మీ సహకారమవసరం. మీ బుద్ధిబలం, మా భుజబలం ఉపయోగించి మీద్వారానే ఇకముందు కార్యక్రమాలు జరుపగలము.

తెకస క్రొత్త రాజ్యాంగవిధానం ప్రకారం, మీరెవరైనా ఇండియాలో సాంఘికావసర ప్రణాళికలను చేపట్టిన లేదా ధనసహాయం చేయదలచిన తె.క.స. ద్వారా విరాళములనందజేయగలరు. సభ్యులకు సహాయపడడమే మా సదుద్దేశం.

తె.క.స. వెబ్ ద్వారా కొన్ని తెలుగు రచనలను త్వరలోనే ప్రచురించనున్నాము. బ్రిడ్జ్‌వాటర్ దేవాలయంలో తె.క.స. కార్యవర్గం తరఫున డా. సత్యవేణి రావు, శ్రీ మతి కాశీనాథుని రాధ గార్లు కొంతకాలంగా తెలుగు పాఠశాలను నడుపుతున్నారు. వీలయితే త్వరలోనే ప్రిన్స్‌టన్ ప్రాంతంలో కూడ మరో తెలుగు పాఠశాలను నడుపవలెనని మా ప్రయత్నం. ఉత్సాహమున్న పిల్లలెందరున్నారో తెలియాలి కదా - మీ పిల్లలను నమోదు చేసుకోవలసినదిగా కోరుతున్నాము. ఈ విషయంలో వాలంటీర్లు అవసరం.

2001 సంవత్సరములో రానున్న తానా మహాసభలలో మన సభ్యులు- చిరపరిచితులు - తె.క.స. అభివృద్ధికి కారకులైనవారు శ్రీ కిడాంబి రఘునాథ్‌గారు, శ్రీ చలికొండ రామకృష్ణగారు. శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణగారు, శ్రీ పమిడిముక్కల కృష్ణ గారలు తె.క.స. తరఫున ముఖ్యపదవులను స్వీకరించడమైనది. - ఈ విషయం న్యూజెర్సీ తెలుగువారందరికీ గర్వకారణం. వీరి నేతృత్వంలో తానాసభలు జయప్రదం కాగలవని ఆశిస్తున్నాము.

- జనని.

## మరోమాట......

ఈ సంచిక పుటలు తిరిగేస్తే మీకు కొన్ని మార్పులు కనబడుతాయి. ఇది దీపావళి సంచిక కాబట్టి, దీపావళి ప్రాముఖ్యతను, ప్రత్యేకతను వివరించే 'ఆనందావళి - దీపావళి' ప్రచురించబడింది. అలాగే మరో రచన 'ఆనంద దీపావళి' కూడా. గత కొద్ది కాలంగా నేను సంపాదక వర్గంలో ఉన్నపటికీ, సంపాదకుడు శ్రీకిడాంబి రఘునాథ్ గారితో కలిసి పనిచేయడానికి అనుకూలత, అవకాశం ఇప్పుడు లభించింది.

అమెరికాకు వచ్చే భారతీయుల్లో అత్యధికులు తెలుగు వాళ్ళే. ఇక్కడి ఇండియా షాప్స్‌లో సరుకులు కొంటుంటే, హైదరాబాద్‌లో ఉన్నానా లేక న్యూజెర్సీలో ఉన్నానా అన్న అనుమానం వేస్తుంది. వీసాల సంఖ్య పెరిగింది కనుక ఆంధ్రుల సంఖ్య మరింత పెరగడం ఖాయం. వచ్చిన ప్రతి వ్యక్తికి మొదట్లో ఈ దేశం పద్ధతులకు, పరిస్థితులకు అలవాటుపడ్డానికి సమయం సరిపోతుంది. వారానికి రెండు రోజులు సెలవైనా ఇక్కడి జీవితంలో వేగం చాలా ఎక్కువ. ఈ జీవితానికి కొంత విరామాన్ని, ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చి సేద తీర్చేవే పండుగలు, పబ్బాలు. ప్రతి తెలుగు వ్యక్తి ఆంధ్ర దేశాన్ని గత జీవితాన్ని తప్పని సరిగా తలుచు కొంటాడు ఈ రోజుల్లో. తమ తమ వాళ్ళకు శుభాకాంక్షలు చెప్పాలను కొంటారు. అందుకే పండుగ రోజుల్లో ఇండియాకు ఫోను కలవడం చాలా కష్టం. ఇంతే కాకుండా మన సంస్కృతినీ, సాంప్రదాయాన్ని, సభ్యతను తలచు కోవడానికి ఇతరులకు చాటి చెప్పడానికి అవకాశం కల్పిస్తాయి. పండుగల వెనుక ఉన్న చారిత్రక, పౌరాణిక సత్యం ఏదైనా, వాటి పరమార్థం ఆనందం, ఆహ్లాదం కలగ జేయడం; అభిమానం, ఆప్యాయత పెంచడం.

మరో విషయం, తెలుగు సాహిత్యానికి సంస్కృతికి పెద్ద పీఠం వేయాలన్నదే తెలుగు జ్యోతి చిరకాల అభిమతం. అందుకే అనేకానేక పత్రికల్లో వచ్చే 'మసాలా ఆర్టికల్స్' తెలుగు జ్యోతిలో కనబడవు. అమెరికా ఆంధ్రుల సాహితీ ప్రతిభను వెలికి తీయాలన్నది తలంపుతో ప్రవాసాంధ్రుల రచనలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. సాహితీ ప్రియులనుండి మరిన్ని రచన, విమర్శ, సలహాలను అహ్వానిస్తున్నాము.

దీపావళి, ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలతో,

- ఉప్పల అనంత సుధాకర్


**Telugu Fine Arts Society**

**Sankranti Celebrations, January 14, 2001, 2 PM**

Middlesex County Vocational Technical High School
112 Rues Lane, East Brunswick, NJ 08816

***This is a dedicated childrens' program. All children ages 5 and up are urged to register early.***

***Music: Vocal and instrumental***

***Dance: Solo and group, Classical and Folk***

***Drama and much more. ............... FREE SNACKS***

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)
10, Taylor Run, Holmdel, NJ 07733

# తెలుగు జ్యోతి

సంపుటి : 16 సంచిక : 7

అక్టోబర్ - నవంబర్ 2000



**Board of Trustees 2000 & 2001**

**President**
*Dr. Janani Krishna*
10, Taylor Run,
Holmdel, NJ 07733
(732) 957-0404
president@tfas.net

**Vice-President**
*Mr. Neppalli Prasada Rao,*
(732) 251-8326

**Secretary**
*Mr. Patri Raghava*
9/14,StratfordApts.
Oldbridge,NJ 08857
(732) 316-9380
secretary@tfas.net

**Treasurer**
*Mr. Thoga Viswam*
826, Inman Ave,
Edison, NJ 08820
(732) 396-4860
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Satyaveni Rao*
(973) 335-7671
annualevents@tfas.net

**Membership Services**
*Mr. Seethala Ramakrishna*
(609) 936-9195
membership@tfas.net

**Community Affairs**
*Mrs. Avatipalli Seetha*
(609) 275-2802
communityaffairs@tfas.net

**Youth Affairs**
*Mrs. Kasinadhuni Radha*
(973) 366-2177
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
*Mr.Chilumula ShanthiKumar*
(732) 389-3008
info@tfas.net

**Advisor**
**Mr. Dama Venkaiah**
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Editor: Kidambi Raghunath,** 1 Woodlake Drive, Piscataway, NJ 08854
Phone: (732) 463-0876 Fax: (732) 463-1221 Email: kidambi1@aol.com



**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr.Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.Rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Dr. Satyam Upadrashta, Mr. Anantha Sudhaker Uppala


## మా మాట

ఈ ప్రమాది దీపావళి శుభసమయాన పాఠకుల కందరికీ తెలుగు జ్యోతి సంపాదక ఉపసంఘం తరఫున సౌహార్ద్రిక శుభాకాంక్షలు. వ్యాపారస్థులకు దీపావళితో క్రొత్త సంవత్సరం ప్రారంభమౌతుంది. శ్రీ అనంత సుధాకర్ సహాయంతో తెలుగుజ్యోతి కూడ నినూత్నపథంలో రూపుదిద్దుకొంటున్నది. ముమ్ముందు మరింత విన్యాసాలను సంతరించుకొంటుందనడంలో సందేహం లేదు. అలాగే పలువురు చందాల చమురువేస్తే ఈ జ్యోతి మీ ఆదరాభిమానాలతో అనంతంగా అఖండంగా వెలగగలదు. పదునాలుగు వత్సరాలు మాసపత్రికగా వెలువడి గత రెండున్నర వత్సరాలుగా కేవలం ద్రవ్యలోపంవల్ల ద్వైమాస పత్రికగా ప్రచురింపబడుతున్నది. పాఠకులలో చాలమంది మళ్ళీ మాసపత్రికగా ఎప్పుడువస్తుంది అనే ప్రశ్న వేస్తున్నారు. త్వరలోనే ఆ అవకాశం లభిస్తుందనే ఆశిస్తున్నాము. శాశ్వతనిధికై మీ ఆర్థికసహాయం ఎంతో అవసరం. తెలుగు జ్యోతితో అవసరముందా అనుకునేముందు ఇంకో దశాబ్దంలో తెలుగుజ్యోతి లేకుండా ఉంటే ఎలాగుంటుంది అని అలోచిస్తే ఎన్నో కారణాలు స్ఫురిస్తాయి. అమెరికాలో తెలుగు సాహిత్యానికి, కళలకు ప్రాధాన్యత యిస్తున్న పత్రిక ఇదొక్కటేనంటే అతిశయోక్తి కాదేమో! భాషాసంస్కృతులు అజరామరమైనవి. వాటిని సంరక్షించుకోవడానికి తగిన వసతులను సమకూర్చడం మన కర్తవ్యం. తెలుగు చదివేవారి సంఖ్య తక్కువవుతున్నా, వారి ద్వారానే మన భాషాసంస్కృతీ వ్యాప్తికై ఈ జ్యోతి సహాయపడగలదనే మా ఆశ. మరి మీరేమంటారు?

ఇట్లు, తమనేస్తం.... .కి.ర.

ముఖచిత్రం: "దీపావళి సరదా", చిత్రకారిణి: కుమారి అలేఖ్య ఉప్పల, 12 **yrs. Edison, NJ**

## విషయ సూచిక


1. అధ్యక్షుని తొలిపలుకు.......... 3
2. మరోమాట... అనంత సుధాకర్ ఉప్పల....... 3
3. మా మాట..... 4
4. ఆనందావళి దీపావళి..... అనంత సుధాకర్ ఉప్పల 5,7
5. తూర్పున అరుణోదయం.. ధనికొండ వెంకటేశ్వరి 7
6. పెళ్ళికూతురు... కథ... వేదగిరి రాంబాబు...... 8,9
7. దాహం... కథ.... కాలువ మల్లయ్య...... 11-13
8. రాజ్యానికి మేలు... కథ.. జి. సురేష్ కుమార్... 13
9. Quotes & Facts About India...... 15
10. Little Wolf .. Story... Vivek Angara.. 17
11. Christmas... Poem... Suprabha.... 17
12. Wouldn't be great.... Anand Prasad...... 17
13. Nachiketa... Story... P.S.N. Murthi .. 19
14. To my wife....Sonnet... Bulusu Lakshman 19
15. ఆనంద దీపావళి... కథ.. చల్లా సత్యవతి... 20,21,25
16. మెఱపులు... వేమూరి వేంకట రామనాధం....23,24,25
17. తెలుగు మహిళ....వ్యాసం...మల్లాది సుబ్బమ్మ.... 24,25
18. సంగీత శిరోమణి. రామస్వామి... ద్వారం లక్ష్మి....27-29
19. కృతజ్ఞతాంజలి... గేయం.... సన్యాసి.... 31
20. నీతిసాహసి... రామవరపు శరత్‌బాబు,శారదాపూర్ణ.. 31
21. Matrimonial...... 33
22. దీపావళి దీపాలు....వేమూరి వేంకట రామనాధం.. 33
23. ఎలారా నీ దరిచేరేది... మంత్రవాది శ్రీ రామమూర్తి...33
24. సాహిత్యంలో,...దూపాటి శేషుకుమారాచార్యులు...34,35
25. సందేశగీతం.... దూసి ధర్మారావు........ 35
26. లాలిపాట... శేషం సుప్రసన్నాచార్యులు...... 37
27. సాలేరియం... గేయం... సుప్రభ..... 37
28. చిత్రము.... గేయం...విశ్వనాథ అచ్యుతదేవరాయులు.. 37


**Coverpage: "Deepavali"**
**by Ms. Alekhya Uppala, 12 yrs. Edison, NJ**


**ADVERTISEMENT DONATIONS:** Inside Full page: $300 Half page: $175 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# ఆనందావళి - దీపావళి

- ఉప్పల అనంత సుధాకర్

హిందువుల ప్రతిపండగలోనూ ఒకఅర్ధం,పరమార్ధం ఉంటుంది. ప్రతి పండగలోనూ ఒక వైవిధ్యం, ప్రత్యేకత ఉంటుంది. పండుగలు మన సంస్కృతికి ప్రతిబింబం, ఘన చరిత్రకు తార్కాణం. రంగవల్ళుల రంగస్థలి సంక్రాంతి, రంగుల రంగేళీ హోళీ, లేత మామిళ్ళ రుచుల ఉగాది, ఆనందకేళి విజయ దశమి, దివ్వెల వెలుగుల దివ్య దీపావళి! ప్రతి పడగలోనూ వైచిత్రి.

భారతదేశంలోనే గాక ఇంకాఅనేక దేశాలలో(కెన్యా, థాయిలాండ్, ట్రినిడాడ్, సియామ్, మలయా వగైరా ) ఆనందోత్సాహాలతో జరుపుకొనే ముఖ్యమైన పండుగ దీపావళి. దీపావళి అంటే దీపముల వరుస ( దీప= దీపముల, వళి = వరుస). దీపావళి అనగానే అందరికీ గుర్తువచ్చేది దీపాలు వెలిగించడం, టపాసులు కాల్చడం, క్రొత్త బట్టలు ధరించడం, విందు భోజనాలు ఆరగించడం!

దీపావళి కొన్ని ప్రాంతాల్లో మూన్నాళ్ళ పండగగా, కొన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా ఉత్తర భారతంలో అయిదు రోజుల పండుగగా జరుపుకుంటారు, ఈ అయిదు రోజులు,

- ధనత్రయోదశి
- నరకచతుర్దశి
- దీపావళి అమావాస్య
- బలి పాడ్యమి
- యమద్వితీయం

దీపావళి గురించిన అనేక కథలు భారత, రామాయణాల్లో, పురాణాల్లో కానవస్తాయి.

అస్త్ర, శస్త్ర విద్యల్లో నైపుణ్యం కల్గిన సత్యభామ ధనస్సు చేపట్టి నరకాసురున్ని వధించింది. తమ జీవితాల్లోంచి చీకట్లోను పారద్రోలి, వెలుగులు నింపిన ఈరోజును పౌరులు ఆనందంగా జరుపుకొన్నారట, టపాకాయలను కాల్చారట. అసుర సంహారం జరిగిన ఈ రోజు నరక చతుర్దశి.

రావణాసుర వధానంతరం అయోధ్యకు వేంచేసి పట్టాభిషిక్తుడయిన రోజు దీపావళి. రామరాజ్య ఆరంభ శుభతరుణాన్ని వైభవంగా జరుపుకున్నారు ఈ రోజు అయోధ్య పురవాసులు.

శ్రీమహావిష్ణువు వామనావతరంలో వచ్చి దానశీలియైన బలిచక్రవర్తిని మూడడుగుల నేల దాన మిమ్మని కోరతాడు. వామన మూర్తి విశ్వరూపం ప్రదర్శించి ఒక అడుగు నేలమీద, మరొక అడుగు ఆకాశం మీద, మూడో అడుగు బలి చక్రవర్తి తలపై పెట్టి పాతాళానికి తొక్కుతాడు. బలి చక్రవర్తి అద్భుత దానశీలతకు పరమానంద భరితుడైన వామన మూర్తి ఈ పుణ్య దినాన్ని పండగ జరుపుకోవల్సిందిగా ఆదేశించాడు. బలిపాడ్యమి పండగ అంతరార్ధం ఇది.

అలనాడు దేవదానవులు అమృతం కోసం సాగరమథనం చేయగా, అప్పుడు లక్ష్మీదేవి పుట్టుకురాగా ఆమెను శ్రీమహావిష్ణువు స్వీకరించిన రోజుదీపావళి. అందుకే దీపావళినాడు అనేకులు లక్ష్మీదేవిని పూజిస్తారు. తమ ఇళ్ళను శుభ్రపరచి, దీపాలు వెలిగించి, లక్ష్మీదేవిని పూజించడం వల్ల తమకు సిరిసంపదలు కలుగుతాయని హిందువుల విశ్వాసం. లక్ష్మీదేవి ధనదేవతకదా. వర్తకులు తమదుకాణాలను శుభ్రం చేసుకుంటారు, చక్కగా అలంకరిస్తారు. లక్ష్మీ దేవి పూజలు చేస్తారు. లక్ష్మీదేవి మారు వేషంలో వచ్చి తమ వద్ద వస్తువులు కొంటుందని, తద్వార తమ వ్యాపారం అభివృద్ధి చెందుతుందని భావిస్తారు. ధన త్రయోదశి అంతరార్ధం ఇది.

యముడు తన సోదరి యమి ( యమున) ఇంటిని సందర్శిస్తాడు. యమి తన అన్నకు తిలకందిద్ది, పూలమాలవేసి, హారతిచ్చి, షడ్రసోపేతమైన విందు బోజనాన్ని ఆరగింప జేసి సత్కరించిందట. యమధర్మ రాజు తన చెల్లెలుకు విలువైన కానుకలిచ్చి, ఈరోజు తమసోదరిచే తిలకం దిద్దిచ్చు కున్న వారికి అన్నీ విజయాలే జరుగుతాయని దీవించాడట. యమద్వితీయం పరమార్ధం ఇది. ఉత్తరాది వారు, మహారాష్ట్రీయులు ఈ రోజును ''భాయీదూజ్'' గా జరుపుకుంటారు. అన్నదమ్ములు, అక్కచెల్లెల్లు కలిసి ప్రేమానుభంధాలు ప్రకటించుకునే రోజు ఇది.

దీపావళి రోజు పార్వతి శివుడితో పాచిక లాడిందట. ఈ రోజు జూదమాడితే సంవత్సరమంతా కలిసి వస్తుందని శివుడు వరమచ్చాడట. అందుకే వ్యాపారులు రాత్రంతా జూదం ఆడతారు.

దీపావళి పండగకు మన పురాణాలకు, భారత చరిత్రకు చాలా సంబంధం ఉంది.

- ఈరోజు శ్రీకృష్ణపరమాత్ముడు అవతారం చాలించినరోజు
- విక్రమార్కుడు సింహాసనం అధిష్టించిన రోజు. విక్రమశకం ప్రారంభమైన రోజు
- యముడు నచికేతునికి దివ్యోపదేశం చేసినరోజు
- శ్రీకృష్ణుడు గోవర్ధన గిరి నెత్తి గోకులాన్ని కాపాడి, ఇంద్రుని మద మణిచినరోజు
- మహావీరుడు నిర్వాణం పొందినరోజు (అందుకే జైనులకు పవిత్రమైన రోజు)
- స్వామి రామతీర్థ సన్యాసం పుచ్చుకున్న రోజు, సమాధిలోకి ప్రవేశించిన దినం
- స్వామి దయానంద సరస్వతి పరమాత్మునిలో ఐక్యమైనరోజు
- సిక్కు గురువు హరిగోవింద్ సింగ్ మొగల్ పాలకుల బంధీఖానా నుండి దీపావళి రోజునే విముక్తుడయ్యాడు.
- తెలుగు వారి ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది దీపావళి రోజే! (1956 నవంబర్ 1, దీపావళి రోజు)

With Best Compliments from THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
Phone: (732) 396-4860 Fax: (732) 396-9569
E-mail Address: Tviswam@aol.com

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

ఇలా చెబుతూ పోతుంటే దీపావళికి లెక్కలేనన్ని ప్రత్యేకలున్నాయి. వర్తకులు ఈనాటి నుండి క్రొత్తసంవత్సరంగా భావించి 'దస్త్రంపూజ'' నిర్వహిస్తారు. కొత్తపద్దులు మొదలు పెడతారు సూర్యుడు ఈ రోజు నుండి తులరాశి లోకి ప్రవేశిస్తాడు తులరాశికి తమ పద్దుల తులనానికి దగ్గరి సంబంధం ఉంది! వర్తకులకు ఇది చాలా ముఖ్యమైన పండగ.

మహిళలు ఉదయాన్నే తమ భర్తలకు తిలకందిద్ది, హారతిస్తారు. భర్తలు విలువైన కానకలిస్తారు. ప్రేమకు, భక్తికి, గౌరవానికి ప్రతీక దీపావళి. క్రొత్త అల్లుళ్ళ పండగ దీపావళి. ఈ సంవత్సరం వివాహం జరిగిన కూతుర్ని అల్లుడిని పిలిచి విందులు చేసి బహుమతు లిచ్చి పంపడం వేడుక. ఈ వేడుకయే సాంప్రదాయమై నిలిచింది.

ఇది వంటల పండగయే కాదు, పంటల పండగకూడా. ఖరీఫ్ సీజన్ పూర్తిఅయి క్రొత్తబియ్యం అందుబాటులోకి వస్తాయి. ధాన్యం తద్వారా ధనం తమ ఇంటిలోకి వస్తున్న ఈసమయాన్ని క్రొత్త సంవత్సర ప్రారంభంగా కొందరు భావిస్తారు. భారతీయులకు వ్యవసాయం ముఖ్యవృత్తి కదా!

దీపావళినాడు టపాసులు కాల్చడంలో సైన్సురీత్యా ఒకఅంతరార్థం ఉంది. వర్షాకాలం చివర్లో దీపావళి వస్తుంది. ఇప్పటి వరకు వానలు కురవడం వలన క్రిమికీటాకాదుల బెడద ఎక్కువగా ఉంటుంది. టపాసులు కాల్చడం వలన క్రిమి కీటకాలు నశిస్తాయనేది సైన్సు రీత్యా యధార్థం. బాణసంచా కాల్చినపుడు ఘాటైన వాసనే కాకుండా వెలుగు, పెద్దపెద్ద ధ్వనులు వస్తాయి. కొన్ని రకాల కీటకాలు ఆ ధ్వనులకు, మరి కొన్ని ఘాటైన వాసనకు, ఇంకొన్ని వెలుగుకు ఆకర్షింపబడి ఆ మంటలకు ఆహుతవుతాయి.

బౌద్ధ మత గ్రంథాలననుసరించి క్రీస్తు పూర్వం 6 వ శతాబ్దం నాటికే ఈ పండగ ఉండేదని తెలుస్తుంది. క్రీ.పూ. 4 వ శతాబ్దానికి చెందిన కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలోఆనాడు దీపావళి ఘనంగా జరుపుకునే వారని పేర్కొన్నాడు. అనేకానేక చారిత్రక గ్రంథాల్లో దీపావళి ప్రస్తావన కనబడుతుంది.

మన పండుగలు చారిత్రక, పౌరాణిక, సాంఘిక విషయ సమన్వితాలు. పండగలు ప్రయోజనకారాలు, విషయబోధనకారులు. భారతీయ సంస్కృతికి నిదర్శనాలు.

తమసోమా! జ్యోతిర్గమయ!


వాస్తుశాస్త్ర సంప్రందింపులకై

**VASTU CONSULTANCY**

**Mr. Sivsankar Buddiga**

**P: (512) 358-8646**

**email: sivashankarb@hotmail.com**


## తూర్పున కరుణోదయం

నాల్గవఝాము నడుస్తున్న వేళ అది.
నిశ్శబ్ద నీరవంలో సడిలేని కదలికలు
నెమ్మదిగా కదలిసాగే నావను - నది ఒడుపు
తెలిసి తెడ్డువేసే నావను - నడిపే నావికునిలో
తల్లిని చేరే లేగల్లా సాగిపోతున్న భక్తజనావళి
ఓంకార నాదాన - ప్రక్షాళన చేసుకున్న తనువులు
వేద ఘోషలో పరమాత్మ సందర్శనకయి
తహతహలు
నగరకీర్తనల మంద్రస్వర గీతికలతో శ్రీ సాయినాథునికి
మేల్కొల్పులు
ఎక్కడ ఎక్కడ చూసినా నిశ్శబ్ద ఆత్మార్పణలు
క్రమశిక్షణ నేర్చిన మేటి జవానుల మాదిరి
బారులు తీరిన తల్లులు - తండ్రులు
పిల్లలు - యువతులు - యువకులు వయోవృద్ధులు
ఒక్కరని ఏల ? ........ ఒళ్ళంతా
కళ్ళు చేసుకుని సర్వం శ్రీసాయిదేవుని రాకకయి
ఎదురుచూపులు - నిట్టూర్పులు - నిరీక్షణలు
ఒక్కసారిగా మౌననిశ్శబ్దం ఆవరించిన ఆ నిమిషం
వీనుల విందయిన సమ్మోహన వేణుగానం
తూర్పున ఓ మహోన్నత కాంతి పుంజం - నిదానంగా
నెమ్మదిగా, మరింత నెమ్మదిగా ఓ కాషాయాంబరధారి.
మురారి భగవాన్ శ్రీ సత్యసాయి
చల్లనయిన చూపుల సనాతన పార్థసారధి
కరుణా మమతల వారధి - తూరుపమ్మ
ప్రసవించిన ఓ కరుణోదయ బింబం
ఝల్లుమన్నది దేహం – నీళ్ళు నిండిన కళ్ళు
శ్రీరాముని చూడలేని శబరిని నేనై
అణువణువు కర్పూరపు కళికనయి
అశ్రువులు నిండిన కళ్ళతో - అక్షరమొక
సుమమాలచేసి నాతల్లికి – నాతండ్రికి
'శ్రీ సాయిరామ్' కి నేనిచ్చే అక్షర నీరాజనం -


- ధనికొండ వెంకటేశ్వరి

**Hyderabad, AP**

# పెళ్ళి కూతురు

- వేదగిరి రాంబాబు, **Hyderabad, AP**

ఆ గుడి అంతా చాలా హడావుడిగా తయారైంది క్షణాల్లో ! ఆడ పెళ్ళివారు వచ్చేసి గుడిలో ఆ ఉదయమే ఏర్పాటు చేసిన పందిరంతా ఆక్రమించేశారు. అరుగులమీదా, కోనేటి దగ్గరా - ఎక్కడ చూచినా రంగు రంగుల చీరలే ! అప్పటికప్పుడు ఈ విషయం తెలుసుకొని గుడి బయట ఇద్దరు సోడాబళ్ళవాళ్ళు వచ్చేశారు.

గుడినానుకునేవున్న పెంకుటింట్లోంచి పూజారి లక్ష్మీ నరసింహాచారి పట్టు పంచె కట్టుకుని, ప్రక్కనున్న గోడతలుపు తీసుకుని గుడిలోకి ప్రవేశించాడు.

ఆ పెంకుటింటి కిటికీలోంచి ఇదంతా గమనిస్తున్న మయూరి నవ్వు కుంది.

ఆ గుడికి కళ వచ్చేది ఇలాంటప్పుడే ! లేదా దేవుడి ఉత్సవాలు జరిగేటప్పుడు ! అంతే - మిగతా అన్నివేళలా కళాకాంతులూ, సందడి లేకుండా వెల తెలబోయినట్లు కనబడుతుంది.

"ఈ గుళ్ళో పెళ్ళి చేసుకున్న వాళ్ళందరూ పిల్లా పాపలతోనూ, సిరి సంపదలతోనూ కళకళలాడిపోతుంటారు" అని అందరితో చెబుతుంటాడు తన తండ్రి.

కానీ ఆయనలా ఎందుకు చెప్తారో తనకు తెలుసు. మరికొంతమంది ఆ మాటలకాకర్షింపబడి వారింట జరిగే పెళ్ళిళ్ళ వేడుకలు ఆ గుడిలోనే చేయాలని ఆయన ఆశ ! ఏదేమైనా ఆ పెళ్ళిళ్ళ వేడుకలు ఈ కిటికీలోనే కూర్చుని కనులారా తిలకించడం తనకూ అలవాటైపోయింది.

పెళ్ళి ఎలా జరుగుతుందో తనిప్పుడు సులభంగా చెప్పేయగలదు. నిజానికి చాలావరకూ ఆ పెళ్ళి మంత్రాలు కూడా తనకి కరతలామలకం అయిపోయాయ్. వాళ్ళు ఒప్పుకోవాలేగాని తను పౌరోహిత్యం కూడా చేసేయగలదు. నవ్వు వచ్చింది మయూరికి.

పెళ్ళికూతురు కాబోలు ఓ మూలగా కూర్చొని స్నేహితురాళ్ళతో కబుర్లు చెబుతోంది. ఆమె వేపు పరీక్షగా చూసింది మయూరి.

ఫరవాలేదు బాగానే వుంది. ధనవంతులమ్మాయిలాగానే కనబడుతోంది. మెరిసిపోయే నగలే చెపుతున్నాయా విషయం ! అన్ని నగలుండాలేగాని తనంతకన్నా ఎక్కువగా మెరిసిపోగలదు.

అక్కడ జరిగే పెళ్ళిళ్లన్నింటిలోనూ పెళ్ళికూతుళ్ళను తనతో పోల్చుకోవడం బాగా అలవాటైపోయింది.

అవును ! తనూ ఓ రోజు అలానే పెళ్ళికూతురవుతుంది. తన వివాహం కూడా ఆ గుడిలోనే జరుగుతుంది. వరుడు కూడా మరెవరో కాదు....

ఈశ్వర్!

తనకి ఏడెనిమిదేళ్ళ వయస్సున్నప్పుడు మొదటిసారిగా పరిచయమైంది అతనితో.

తనప్పుడు కోనేటిగట్టున చెట్టుకింద బొమ్మలాట ఆడుకుంటోంది. వాళ్ళావూరికి కొత్తగా వచ్చారప్పుడు. తమ ఇంటికి రెండిళ్ళవతల వున్న మేడలో దిగారు. వాళ్ళనాన్నకో మోటార్ సైకిలుండేది కూడా !

"ఏయ్ ! నేను కూడా ఆడతాను...." అన్నాడతను దగ్గరకొచ్చి నిలబడి.

తనకి వంటరితనం భరింప శక్యంగాకుండగా వుండటంవల్ల వెంటనే అందుకు అంగీకరించింది.

అంతే ! ఆరోజునుంచీ ఇద్దరూ జత. బడికి వెళ్ళడం రావడం, ఆడుకోవడం - అన్నీ కలిసే !

అతనూ తన వయసువాడే అయినా తను కూపస్థమండూకంలాంటి ఆ గుడి ఆవరణలోనే పెరగడంచేత అతను చెప్పే విషయాలన్నింటినీ అలా నోరు తెరుచుని వింటూండేది. తన అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని అతను విజృంభించి చెప్పే కొన్ని అబద్ధాలను కూడా నిజమని నమ్మేసేది.

తన దృష్టిలో పెద్ద మొనగాడిలా పెరిగిపోయాడతను. వేసవి శలవుల్లో మధ్యాహ్నమే తనింటికి వచ్చేసేవాడు. ఇద్దరూ కోనేటి గట్టుమీద నించి నడిచి ఆవతల వొడ్డుకి జేరి అక్కడ అడవిలా పెరిగిపోయిన చెట్ల మధ్య నించీ, గుబుర్ల సందునుంచీ తిరుగుతూ అంతవరకూ తనెన్నడూ వెళ్ళలేకపోయిన కొత్త కొత్త ప్రదేశాల్ని చూస్తుండేవాళ్ళు. అలా చెట్ల గుబుర్లలో కెళ్లడం తనకెంతో భయాన్ని కలిగించేది. కానీ అతను హీరోలాగా తన చెయ్యి పట్టుకొని లాక్కెళ్ళేవాడు.

ఓసారి అలా వెళ్తుంటే ఓ పెద్ద పామెదురైంది.

అంతే ! ఇద్దరూ ఒకళ్ళ చేతిని మరొకళ్ళు పట్టుకుని ఒకటే పరుగుతో గుడికి చేరుకున్నారు. ఆ తర్వాత మళ్ళీ ఎప్పుడూ అంతదూరం వెళ్ళలేదు; గుళ్ళోనే ఆడుకుంటూండేవాళ్ళు. గుళ్ళో పెళ్ళిళ్ళు జరుగుతూంటే తామిద్దరికీ ఎంత సరదాగా వుండేది !

తను లంగా, జాకెట్టు వేసుకోవడం మొదలు పెట్టాక అదివరకటిలా అతనితో తిరగాలంటే బిడియంగా వుండేది. అమ్మకూడా అదివరకటిలా ఇష్టం వచ్చినట్లు తిరగవద్దని ఆంక్షలు పెట్టింది.

అతను మాత్రం ప్రతి రోజూ తనకోసం వస్తూండేవాడు. కిటికీ బయటనే నిలబడి కాసేపలా వెళ్ళి ఆడుకుందాం రమ్మని వేధించేవాడు.

తల్లిని బ్రతిమాలి ఇద్దరూ గుడిలోనే అరుగుమీద కూర్చుని ఏవేవో కబుర్లు చెప్పుకునేవాళ్ళు. అతనితో వుంటే అసలు సమయమే తెలిసేది కాదు !

ఓరోజు జరిగిన సంఘటన తనిప్పటికే కాదు, ఎప్పటికీ మరిచిపోలేదు.

ఆ రోజు తన తల్లీ తండ్రీ గుళ్ళో జరుగుతున్న పెళ్ళి హడావిడిలో ఉన్నారు.

మామూలుగానే మిట్టమధ్యాహ్నం తనకోసం అతనొచ్చాడు.

"మీ అమ్మా, నాన్నా ఇంట్లో లేరా ?" ఆనందంగా అడిగాడు.

"ఊహూఁ... గుళ్ళో వున్నారు......."

"అలాగైతే మనం కోనేటి దగ్గరకు వెళ్ళి ఆడుకుందామా?"

"అమ్మో! అమ్మ చూస్తే...?"

"ఏం ఫర్లేదు. అందరూ ఆ పెళ్ళి సందట్లో వున్నారు." రమ్మని బలవంతం చేయసాగడు.

కాసేపతనితో సరదాగా గడపాలని తనకీ ఉంది. ఎంతోకాలమైంది. తామిద్దరూ ఆ చెట్ల గుర్లుల్లో ఆడుకొని.

ఇద్దరూ పెళ్ళివాళ్ళ మధ్యనించి తప్పించుకొని కోనేటివేపు పరుగెత్తసాగారు. మంగళ వాయిద్యాలు మ్రోగడం మొదలైందప్పుడే !

కోనేటి ఒడ్డున కూర్చొని ఇద్దరూ చాలాసేపు పెళ్ళి గురించి కబుర్లు చెప్పుకున్నారు.

హఠాత్తుగా అడిగాడతను ;

"మయూరీ ! మనం కూడా పెళ్ళి చేసుకుందామా ?"

"ఏంటి పెళ్ళా ?"

"ఉత్తుత్త పెళ్ళేలే..."

"ఛీ ! పాడు"

"ఏం ?"

"అమ్మో ! ఎవరైనా చూస్తే..."

"ఇక్కడి కెవరొస్తారనీ ? ఎవరూ రారు."

పైకి వద్దనేసిందే కాని నిజానికి తనకీ సరదా కలిగింది. మరుక్షణంలో ఇద్దరూ పెళ్ళికొడుకు, పెళ్ళికూతురుగా మారిపోయారు.

గుడిలో మంగళసూత్రం కట్టే సమయంలో వాయిద్యాలు పెద్ద ఎత్తున మారుమ్రోగినయ్.

వెంటనే అతను లేచి అంతకుముందే సిద్ధంగా వుంచుకున్న పసుపుదారం తన మెడలో కట్టేశాడు ! ఆ తర్వాత ఎండిపోయిన చెట్ల ఆకుల్ని తలంబ్రాలుగా ఇద్దరూ ఒకరి నెత్తిన మరొకరు పోసుకున్నారు. తన పొట్టి లంగాకి, అతని నిక్కరుకీ ఓ తాడు ముడేసుకొని ఇద్దరూ తాము కూర్చున్న స్థలం చుట్టూ ప్రదక్షిణలు చెయ్యసాగారు. ఆ సమయంలో తన చిటికెన వేలును పట్టుకోవడం కూడా మరచిపోలేదతను ! ఆ తర్వాత అంత వెల్తురులోనూ అతను తనకి అరుంధతీ నక్షత్రం చూపించాడు. కనిపించిందని తను తలూపింది......

ఆ పెళ్ళి ఉత్తుత్తి పెళ్ళని తనకి తెలిసినా నిజంగానే తన పెళ్ళి జరుగుతోందన్నట్లు భావన కలగసాగింది !

"ఇప్పుడు మనిద్దరం మొగుడూ, పెళ్ళాం అయ్యాం కదూ?" అడిగాడు ఈశ్వర్.

తనకి తెలీకుండానే విపరీతమైన సిగ్గేసింది. అప్పట్లో తనకి వివాహమంటే ఏంటో పూర్తిగా తెలీకపోయినా ఆ పవిత్రమైన బంధంలోని అనుభూతి కదిలించి వేసింది.

"ఏయ్ ! మాట్లాడవేం ?" ఆప్యాయంగానే రెట్టించాడతను.

"మనం ఇలా చెయ్యడం తప్పు కదూ ?....."

"ఎలా ?"

"ఇలాగే...." ఆ తర్వాత చెప్పలేకపోయింది తను. హఠాత్తుగా ఓ సరికొత్త ఆకర్షణ ప్రారంభమైంది తనలో.

"ఏయ్ ! అలా మూగదానిలా అయిపోయావేంటి ?" తనకి దగ్గరగా వచ్చి తాకుతూ అడిగాడతను.

అతని స్పర్శ తనలో వింత అనుభూతిని కలిగిస్తోంది.

తను నెమ్మదిగా తలెత్తి అతని కళ్ళలోకి చూసింది. తనవంకే చూస్తున్నాడతను. ఆ చూపుల్లో విద్యుత్ ప్రవహించినట్లయింది. సిగ్గుతో తల వాలిపోయింది. మధురస్మృతులు మనసుని కమ్మసాగాయి....

అతని కౌగిట్లో నలిగిపోతున్నప్పుడు కానీ తిరిగి తనకి బాహ్య ప్రపంచం గుర్తుకు రాలేదు. లేకపోతే ఆ కౌగిలి తమనెంత దూరం తీసుకెళ్ళేదో ! అంతవరకూ కలగా పులగంగా వినబడుతున్న మంగళవాయిద్యాలు ఆగిపోయి తమని పూర్తిగా స్పృహలోకి తెచ్చాయి.

"ఏయ్ ! వదులు ...." అంది తను భయంగా వెనక్కి తోసేస్తూ.

ఈశ్వర్ కూడా భయపడిపోయాడు. చటుక్కున తనని వదిలేసి దూరంగా జరిగాడు.

"కోపం వచ్చిందా?" కొన్ని క్షణాల మౌనం తర్వాత అతనే అడిగాడు.

"ఊహూ.... లేదు.... ఇంటికి వెళ్ళిపోదాం" గబగబా బయల్దేరింది తను. వెనుకనే అతనూ వచ్చేశాడు.

దారిలో తనేమీ మాట్లాడలేదు. అతనూ మాట్లాడలేదు.

ఆ తర్వాత మూడు నాలుగు రోజులు తామిద్దరూ కలుసుకోనేలేదు.

కానీ అతనంటే తనకున్న అభిమానం ఇదివరకటికన్నా రెట్టింపైందని మాత్రం తను గ్రహించింది.

సరిగ్గా అప్పుడే వాళ్ళ నాన్నగారికి వేరే ఊరు ట్రాన్స్ఫరైంది.

వెళ్ళేముందు తన దగ్గరకొచ్చాడీశ్వర్.

అమ్మ వద్దని వారించినా వినకుండా అతని వెనకే బయల్దేరింది. ఇద్దరూ గుడిలోకొచ్చి కూర్చున్నారు.

"మేం రేపెళ్ళిపోతున్నాం" దిగులుగా అన్నాడతను.

తన కంతకుముందురోజు ఆ విషయం తెలిసినప్పట్నించే మనసంతా అదోలా అయిపోయింది. అతనలా అడిగేసరికి కన్నీళ్ళాపుకోలేకపోయింది.

"మళ్ళీ ఎప్పుడైనా వస్తావా ఇక్కడికి?" బొంగురుపోయిన గొంతుతో కళ్ళు తుడుచుకుంటూ అంది.

"పెద్దాడినయ్యాక తప్పకుండా వస్తాను. అప్పుడు మనిద్దరం గుళ్ళో అసలైన పెళ్ళి చేసుకుందాం."

తను చటుక్కున తలెత్తి అతనివేపు చూసింది. "నిజంగానే?!"

"అవును. మనం పెళ్ళిచేసుకుంటే ఎంతో బావుంటుంది కదూ? అప్పుడు మనం ఇంచక్కా అమ్మా నాన్నగార్లలాగా కలిసే ఉండొచ్చు హాయిగా!"

"నువ్వు తప్పకుండా వస్తావా ?"

"ఒట్టు..." తన చేతిలో చెయ్యివేసి గిల్లుతూ అన్నాడతను.

అంతే. అతను వెళ్ళిపోయి దాదాపు పదిహేను సంవత్సరాలు కావస్తోంది. ప్రతిరోజూ అతనికోసం ఎదురుచూస్తూనే ఉంది.

ఆ తర్వాత గుడిలో ఎన్నో పెళ్ళిళ్ళు చూసింది. ఏ పెళ్ళి చూసినా తన కళ్ళముందు మెదిలేది ఆనాటి తమ పెళ్ళి ఆటే.

గుళ్ళో జరిగే ప్రతి పెళ్ళిలోనూ పెళ్ళికూతురు తనే అయినట్లు, పెళ్ళికొడుకు ఈశ్వర్ అయినట్లు ఊహించుకోవడం అలవాటైపోయింది.

"పిలుస్తుంటే పలకవేమే ! ఇంక ఆ పెళ్ళి చూడ్డంలో పడితే ఇంట్లో పనే గుర్తుండదు నీకు..." తల్లి మాటలకి ఉలిక్కిపడి ఆలోచనల్లోంచి బయటపడింది మయూరి.

ఆమెకు తల్లిని చూస్తుంటే అభిమానం, ప్రేమ పెల్లుబికినాయి ఒక్కసారిగా! తల్లి అలా తనకెందుకు పనిచెబుతుందో తనకి తెలుసు.

తన వయసు పెరిగిపోతుందనీ, తనకి పెళ్ళి చేయలేకపోతున్నామని తల్లిదండ్రుల బాధ. తనూ అలాంటి దిగులు పెట్టుకుంటుందేమోనన్న భయంతో పెళ్ళి చూడనివ్వకుండా ఆ రోజంతా ఏదో పని పురమాయిస్తుంది అమ్మ.

తనకు పెద్దగా చదువు లేదు. గొప్ప అందగత్తె కాదు. తమ వాళ్ళకి మంచి కట్నం ఇచ్చే స్తోమతు కూడా లేదు. తన వివాహం ఎలా అవుతుది ?

ఒకవేళ ఎప్పటికైనా తనకి వివాహం జరిగితే ఈశ్వర్‌తోనే జరుగుతుంది. అతను తన కిచ్చిన మాట నిలబెట్టడానికి ఏనాటికైనా తప్పకుండా వస్తాడని ఆశ ఉంది. ఆ ఆశే తనకి బ్రతుకు మీద కోరిక కలిగిస్తోంది.

గుళ్ళో మంగళవాయిద్యాలు పెద్ద పెట్టున మారుమ్రోగుతున్నాయి. వధువు మెడలో తాళి కడుతున్నాడు పెళ్ళికొడుకు.

మయూరి నెమ్మదిగా అక్కడి నుంచి లేచి వెళ్ళి, తన పెట్టె తెరచి, అందులో భద్రంగా దాచుకున్న సన్నని పసుపు దారం పైకి తీసి చూసుకుంది.

అది ఆనాడు ఈశ్వర్ తన మెడలో కట్టిన తాళి !

తనివి తీరగా ఓసారి మెళ్ళో వేసుకొని.... దాన్ని భద్రంగా మళ్ళీ పెట్లో దాచి వంటింటివేపు నడిచిందామె.

'ఎప్పటికైనా ఈశ్వర్ తనకోసం వస్తాడు. తనకప్పుడే పెళ్ళవుతుంది!' ఆశగా అనుకొంది.

నిజానికి గుళ్ళో జరుగుతున్న పెళ్ళిలోని వరుడు తన ఈశ్వరేనని, అతను ఆనాటి స్మృతుల్నీ, పెళ్ళినీ పిల్లలాటగానే మరచిపోయాడనీ - ఇప్పుడతను పెళ్ళి చేసుకుంటున్న అమ్మాయివల్ల తన అంతస్తు మరింత పెరిగినట్లు భావిస్తున్నాడనీ, ఆమెకి తెలీదు. ఊహించలేదు కూడాను !

ఆమె పాలిట శాపమో, వరమోగాని, మానసికంగానే కాకుండా, శారీరకంగా కూడా అతన్లో వచ్చిన విపరీతమైన మార్పు ఆమెకతన్ని గుర్తించే అవకాశం కలుగనీయలేదు. అతను గుర్తుకొచ్చినప్పుడల్లా అతని సరసన పెళ్ళికూతురుగా వూహించుకొని సిగ్గుపడిపోవడమే ఆమెకు తెలుసు.

(రచయిత అనుమతితో, యువ సంపాదకులకు కృతజ్ఞతలతో)

## Kalanjali School of Dance

(An academy of Indian Classical Dance)

**Classes offered in Bharatanatyam, Kuchipudi Styles**

By

## Smt. Sudha Devulapalli

Weekdays & Weekends

At Kendall Park & Edison

(732) 398-0849

Registration is now going on for beginners and advanced levels

శ్రీమతి దేవులపల్లి సుధ గారిచే

భరత నాత్యం, కూచిపూడి పద్ధతులలో నృత్య శిక్షణ

కెండెల్ పార్క్, ఎడిసన్, న్యూజెర్సి లలో





## All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.

High Quality Personalized Care

**Hours by Appointment**

24 Plaza 9
Englishtown, NJ 07726
(732) 431-2622



## Lakshmi Nandiwada M.D.,F.A.A.P

Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9
Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted



## Prem A. Nandiwada M.D.,M.S.

Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9
Englishtown, NJ 07726
**(732) 625-0210**

267 Hobart Street
Perth Amboy, NJ 08861

200 Perrine Road, Suite 227
Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

# దాహం

కాలువ మల్లయ్య



విశాలంగా పరుచుకొనున్న చింతచెట్టు... చెట్టు నీడలో ఇద్దరు నడివయస్కులు పడుకొ నున్నారు... ఊడిపోతున్న నెక్కర్లను పైకెగదోసు కుంటూ పిల్లలు గోలీలాడుకుంటున్నారు. వాళ్ళ ముక్కుల్లోంచి చీమిడి కారుతోంది.. పచ్చిపచ్చిగా ఉన్న తుమ్మపొరక, పూర్తిగా ఎండని పేడముద్ద లతో పొయ్యంటుబెట్టడానికి సతమతమవుతున్నారా డవాళ్ళు... ఉఫ్ ఉఫ్‌మని గొట్టంతో పొయ్యూ దుతుంటే వాళ్ళ కళ్ళవెంట నీళ్ళొస్తున్నాయి. ఆ స్త్రీల శరీరాలపై చిరిగి మాసికలు పడ్డ గుడ్డపీలికె లున్నాయి... తలపై చింపిరెంటుకలున్నాయి..

వాళ్ళక్కొంచెం దూరంలో కూర్చొనున్న రాజ మల్లు లేచి నిల్చున్నాడు. చెట్టు మొదట్లో ఉన్న ఓ 'జోలె'ను తీసి జబ్బకేసుకున్నాడు. అందులోంచి జగ్గునుతీసి చేతిలో పట్టుకున్నాడు.. మరో చేతిలో కట్టెపట్టుకున్నాడు.. ఆరుపదుల వయసు భారాన్ని మోస్తున్న రాజమల్లు తలపై రుమాలుంది. మొలకు కుప్పనవు అంచు ధోవతుంది.. కుడిచెవికి బంగారు కొనుక పోగుంది.. కుడి చేతికి వెండిపొంచు, దండ కడియమున్నాయి..

లయబద్ధంగా జగ్గూపాడు రాజమల్లు.. కాళ్ళకు చెప్పలేసుకొని తూర్పుదిక్కు చూశాడు.. పెద్ద పెద్ద బంగ్లాలతో పారిశ్రామిక కాలనీ గంభీరంగా కనబడింది.. రాజమల్లు కళ్ళు మెరిశాయి. మిగతా మూడువైపులా ఆతడెరిగిన పల్లెటూళ్ళే...

"నేమూళ్ళోకి పోయొస్త.."

"ఇప్పడెందుకే నాయన్న.. సాయంత్రం మేంబోతం... నువ్వుండు.." లేచి కూర్చుంటూ అన్నాడు రాజమల్లు పెద్దకొడుకు...

"ఇక్కడ ఈగలు గొట్టుకుంట కూసుండన్నా..! మీ రిష్టమున్నప్పడూళ్ళూళ్ళకు పోండ్రి.. నేనా బంగ్లా లున్న ఊరికి పోత... అక్కన్నే తింట.." అని బయల్దేరాడు రాజమల్లు..

'ఆ బంగ్లాల్లో దొరలుంటరు.. దాతలుంటరు.. చదువుకున్నోల్లుంటరు.. దానకర్ణులుంటరు.. పెద్ద పెద్ద నౌకరిగాల్లుంటరు.. ఈ రోజు బాగానే దొరుకుతయి.. మురిసిపోతూ కాలనీ దిక్కు నడుస్తున్నాడు రాజమల్లు.

"ఓ రాజన్నల రాజమల్లూ..!" పిలుపు విని నిల్చున్నాడు.. ఇంతలో ఓ మనిషొచ్చి అతని దగ్గర నిల్చొని పలుకరింపుగా నవ్వాడు.

"నువ్వా కొండయ్య పటేల..? ఎవ్వలో అను కున్న.." నమస్కరించాడు రాజమల్లు..

"బాగున్నావా రాజమల్లు..? ఎన్నేండ్లాయె మేరి టురాక.."

"పది పన్నెండేండ్లాయె మేమిటురాక.. అప్పదుగా బంగ్లాలు కడుతున్నారు.."

"ఎడ్లబ్యారం నడుస్తలేదా రాజమల్లు.."

"నాకు తెల్సిన పని కోడెల బ్యారమొక్కటేనాయె. ఇప్పడది బాగ నడుస్తలేదు.. ఎట్ల నడుస్తది పటేల..? భూములు దున్నటానికి ట్రాక్టర్లు వాడబట్టిరి..

బంతులు గొట్టుటానికి మిషిన్లు రావట్టె... వడ్లు తూర్పార పట్టుటానికి గాలి పంకలచ్చె... మంగ మా ఎడ్లను కొనుడు, అమ్ముడు మునుపటి తీరుగ ఎట్ల నడుస్తది...? అందుకే మాకొచ్చిన కథలు చెప్పనుంట అడుక్కుంటున్నం..."

రాజమల్లు ముఖంలో విచారాన్ని గమనించాడు కొండయ్య...

"నువ్వన్నది నిజమే కనెటో పోతున్నవు...?"

"నా చేతిల జగ్గుంది గద... శివుని ఢమరుక మిది... ఇదే నాకు బతుకుదెరువు... బంగ్లాలున్న ఆ ఊరికి పోతున్న..."

అది పట్నమసోంటూరు. అందరు సదువు కున్నోల్లే... నౌకరీగాల్లే... అటేంబోతవు కని ఎహె ఊరికిరా జోలెనిండ ధాన్యం దొరుకుతది...

"మీ ఊరికి రేపస్త పటేల" అని కాలనీదిక్కు నడుస్తున్నాడు. కొండయ్య తనూరి దిక్కెళ్ళాడు.

గేటు దగ్గరికెళ్ళగానే సెక్యూరిటీ గార్డాపాడు రాజమల్లును...

తన ఖాళీజోలె చూపి అతని కాళ్ళావేళ్ళా పడి లోపలికెళ్ళాడు రాజమల్లు.

చెట్టు కింద చెప్పలు కుట్టుకుంటున్న 'మోచీ' వానితో గొడవ పడ్తున్న ఇంజనీర్ యువకున్ని చూసి ముఖం చిట్లించాడు. అర్ధరూపాయి కోసమతడు పోట్లాడుతుండట మాతనికి బాగనిపించలేదు.

వరుసగా కట్టబడున్న రెండంతస్థుల బంగ్లాలు రెండు వరుసల మధ్య సిమెంట్‌రోడ్డు. చాలా మంది కార్లలోనో, స్కూటర్ల మీదనో పోవడం గమనించాడు.

ఓ బంగ్లా ముందాగి జగ్గూపాడు.

"అర్తి వాళ్ళమచ్చినం నాయనా? రాజన్నల వాన్న చ్చిన తండ్రీ! చారెడన్ని బియ్యం మెయ్యండ్రి బాబూ! పావలా పైసలియ్యండ్రి తల్లీ! కథలు జెప్త డనవ్వా నేను... నా అవ్వయ్యలు మీరే తండ్రులూ మీకు పుణ్యముంటది తల్లులూ... టక్ టక్ టక్ మని జగ్గునూపుతూ వేడుకుంటున్నాడు రాజమల్లు

కుప్పన పంచ రుమాలు. అదే రంగు ధోతీ, గంగి రెద్దుకు తొడిగినట్లున్న ఆపారం అంగీ... భుజంపై వేలాడుతున్న పంచె, జోలెతో వున్న రాజమల్లు చుట్టూ మూగారు పిల్లలు. అతని ఆకారం, జగ్గు చప్పడు కొత్తగా వుందివాళ్ళకు.

"రాజన్నలవాన్ని దొర్సానీ! అరొక్క కథ జెప్త నేను. పన్నెల్లగొట్టుండ్రి తల్లీ! నాలుగిండ్లదుక్కుంటె జోలె నిండుతది.

అతడు మాట్లాడే యాస, ఢమరుకం ధ్వని పిల్ల లకు వినోదాత్మకంగా వున్నాయి. "కంట్రీబూనిట్స్.. వీళ్ళకేమన్న పనుంటే కదా! అసలే బెగ్గర్స్‌ని లోప లికెందుకు రానిచ్చాడు హోమ్‌గార్డ్..." అంటూ కోపంగా ఇంట్లోంచి బయటకొచ్చాడు యజమాని... అతడా ఫ్యాక్టరీలో పర్సనల్ ఆఫీసర్.

"పనిలున్న పో..." అంది ఇంటావిడ బయట కొస్తూ....

"పోతున్న తల్లీ! అంత కోపమెందుకు?" అని

ఆక్కన్నుంచి వెళ్ళి మరో బంగ్లా ముందునిల్చొని జగ్గునూపాడు రాజమల్లు.

పిల్లలూ అన్ని వెంబడిస్తూనే వున్నారు.

"రాజన్నలవాన్ని తల్లీ! గంగదేవి కథ జెప్పత మల్లన్న దేవుని కథ జెప్పత కాటమరాజు కథ జెప్పత.. అడుక్కునే వాళ్ళమవ్వా! దానం చెయ్యండమ్మ..."

"హా...పో నీ కోసం వండివార్చినమా మల్లరాపో" కసురుకుందా ఇంటావిడ...

"అవ్వా! తల్లీ... దొర్సాని" అని పిలిచాడు ఇంకో ఇంటిముందాగి...

"రాజన్నల వాన్నచ్చిన తల్లీ...! ఒక్క పాత ధోతి దానం జెయ్యండి... మా పొరగాండ్లకు చినిగిపోయిన లాగులియ్యండి... చారెడు బియ్య మెయ్యండి... బుక్కెడంత బువ్వన్నెయ్యండి... మీరంత పెద్దలోకులు తండ్రీ! పెద్దపెద్ద ఇంజనీర్లున్నరు, డాక్టర్లున్నరు, బాగ చదువచ్చి నోల్లున్నరు, మీకు స్కూటర్లున్నయి, కార్లున్నయి. మీరు రైల్లు పోతరు, గాలి మోటార్లల్ల పోతరు... మీ రాతలు మంచియి బావులూ! పాత బట్ట పేగులుంటె దానం సెయ్యండి... కథలు చెప్పించుకుంటె చెప్పతం దొరా!

జగ్గూవుతూ ఇంటివాళ్ళందర్నీ దీవిస్తున్నాడు.

"మీ కొడుకులు కలెక్టర్లైతరు దొర, మీ బిడ్డలు రాణులైతరు, మీరంత పట్టువస్త్రాలు కట్టెటోల్లు... మీ ఫ్యాక్టరీ చల్లగుండాలె దొరా...!"

"నైట్ డ్యూటీ చేసొచ్చి పడుకుంటే ఇదో భాగోతం..."

కసురుకుంటూ బయటకొచ్చాడు జూనియర్ ఇంజనీయర్...

"ఒక్క పావలా ఇయ్యండి దొరా! 'అర్తి' వాళ్ళం బాంచెను"

"అడుక్కోవడానికి సిగ్గెయ్యడం లేదా? పని చేసుకుంటేంది?"

"మీరిస్తరా దొర పని...?"

"అదుగో చెట్లకు పాదులు తవ్వు... రెండ్రూపా యలిస్త..."

"పుణ్యాత్ములే దొర మీరు... యాభై ఇచ్చేపనికి రొండ్రూపాయిలిస్తరు! మరి రోజూపనిస్తరా దొరా చేస్తం..."

"పో...పో... మాటకైతేం తక్కువలేదు..." రాజ మల్లు చేతిలో పది పైసలుంచి లోపలికెళ్ళాడతను...

పిల్లలు రాజమల్లును వెంబడిస్తూనే వున్నారు... నవ్వుతున్నారు.

మరో ఇంటిముందు నిల్చొని జగ్గూపాడు రాజ మల్లు. ఆ చప్పుడు విని మొరిగిన ఊరకుక్కను కట్టెతో తరిమేశాడు.

"వరమేకుడూపే జగ్గుదొరా ఇది! జగ్గూవుతూ బతికే రాజన్నల్లోన్ని ఆడబిడ్డ దీవెన అర్తివాని దీవెన స్తరు... అర్తి వాళ్ళంటే ఆడబిడ్డలసొంతోల్లు దొరా! ఆడబిడ్డను, అర్తి వాళ్ళ నేద్విస్తే ఆ ఇంటికరిష్టం దొరా! మేం దీవిస్తే పెద్దగైతరు. మాకు దానంజేస్తె పుణ్యమొస్తది. మాకొక్క రూపాయిస్తే భగవంతుడు మీకు పది రూపాయలిస్తడు"

"ఏం? మీ దీవెనంత గొప్పదా?" నవ్వుతూ అన్నాడా ఇంటి యజమాని. "అర్తివాళ్ళకు అదుక్కునే హక్కుంటుది దొరా...! అడిగినోల్లకు లేదనే జాతిగాదు మనది... కర్ణుడు కవచకుండలాలనే ఒలిసిచ్చిండు. శిబి చక్రవర్తి తన శరీరాన్నే కోసిచ్చిండు... బలి చక్రవర్తి తనే బలయిండు. ఇంటికొచ్చిన వాళ్ళకు కాదనే జాతిగాదు దొరా మనది"

"అట్నే కథలు కూడా బాగనే వచ్చే..." పావలా ఇచ్చి వెనుతిరగాడాతను...

ఇంటింటికి తిరుగుతున్నాడు రాజమల్లు... కొందరు కసురుకుంటున్నారు. కొందరు వెళ్ళిపొమ్మంటున్నారు. కొందరు మళ్ళీ రమ్మంటున్నారు... కొందరు పదిపైసలో, పావలో, పిడికెడు బియ్యమో దానం చేస్తున్నారు.

గడప దగ్గర కూచొని ఆడవాళ్ళు విప్పుగాళ్ళ గూర్చి మాట్లాడుకుంటున్నారు...

"వీళ్ళు లంగలుంటరు వదినె... నమ్మొద్దు అడుక్కుంటాకొచ్చి దొంగతనాలు జేస్తరు"

"అవు వదినె.. కుంచెరుకలోల్లయితె ఏదుంటది ఎత్తుకపోతరు... మొన్న ఎరుక సెప్పతనని వచ్చి నన్ను బుట్టలో పడేసి రెండు చీరలు కొంచపోయింది"

"వీళ్ళను నమ్మొద్దు అలా కనపడుతారు కాని మోసగాల్లుంటరు"

"కొందరైతే చిన్న పిల్లలను కూడా ఎత్తుకుపోతరు"

వాళ్ళ మాటలు విని అక్కడికి వెళ్ళకుండా కొన్నిండ్లు దాటివెళ్ళాడు రాజమల్లు. 'బి'టైపుక్వార్టర్లు దాటి 'సి' టైపులో తిరుగుతున్నాడు. అక్కడా అతనికి పెద్దగా దొరికిందేం లేదు... ఇవ్వడాతని వెంట పిల్లల్లేరు.

ఓ ఇంటి ముందాగి జగ్గూపి పాటందుకున్నాడు

ఊపిరి పడితే బొర్ర పెరుగదీ! ఉపాసముంటే అవ్వ తీరదే!

ఉమ్మిని మింగుతె దాహమారదీ! మాకు పెడితే మీకు పోదయ్యా!

దానంచేస్తే ధనం పెరుగు బాబూ...

"వెళ్ళిపోతావా...? మెడలు పట్టి నూకన్నా..." బెదిరించాడా ఇంటి యజమాని.

కొందరు స్వల్పంగా దానం చేస్తున్నా మధ్యాహ్నం దాటినా అతనికి దొరికింది తక్కువే. ఏ ఒక్కరూ బుక్కెడన్నం పెట్టినవాళ్ళు లేరు.

ఏ పల్లెటూరి కెళ్ళినా తన జోలె, కడుపూ నిండే వనుకున్నాడు రాజమల్లు. స్కూటర్లతో, కార్లతో, అధునాతన సౌకర్యాలతో ఎంతో సుఖంతో బతుకుతున్నట్టు కనబడే ఆ కాలనీవాసులకు తనలాంటి వాళ్ళమీద ఎందుకంత ఏహ్యభావమో రాజమల్లు కర్థంకాలేదు. ఆ నాగరికులు తమను కనిపెంచిన తల్లిదండ్రులకైనా కూడు పెడుతారో లేదోనన్న దాతని కనుమానంగానే వుంది. కొండయ్య పటేలు మాటలు జ్ఞాపకం రాగా తనకేరోజు ఇంతే ప్రాప్తముందనుకున్నాడు.

ఇక వెళ్ళిపోదామనుకుంటుండగానే కొంతదూరంలో మరింత పెద్ద బంగ్లాలు కనబడ్డాయాతనికి. చీఫ్ ఇంజనీర్లు జెనరల్, డిప్యూటీ జెనరల్ మేనేజర్లు, డాక్టర్లు, చీఫ్ పర్సనల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, డాక్టర్లు లాంటి పైహోదాల వాళ్ళుండే 'ఎ' టైపు క్వార్టర్లవి. వాటి దిక్కునడుస్తూ రాజమల్లు కారుషెడ్లతో, పనిమనుషుల షెడ్లతో రాజభవనాల్లా వున్న ఆ ఇండ్లలో తనకేమైనా దొరుకవచ్చనుకున్నాడు. ఓ క్వార్టర్ గేటు తీసుకొని లోపలికెళ్ళాడు.

జగ్గూవుతూ ఎంతరుస్తున్నా ఎవరూ బయటకు రాలేదు.

కాళ్ళు నొప్పెడుతుంటే అక్కడే కూలబడ్డాడు. కొద్దిసేపాగి లేచి బయటకెళ్ళబోతున్నాడు. అప్పడే ఇంట్లోంచి బయటకొచ్చిన ఆ ఇంటి యజమానురాలు "దొంగ... దొంగ..." అనరిచింది గట్టిగా...

ఆ అరుపులు విని ఇంటివెనుకున్న పనిమనిషి, చుట్టు క్వార్టర్ల వాళ్ళంతా ఉరికొచ్చారు. మెడలో గొలుసు తీసి ముందు రూంలో పెట్టి స్నానానికెళ్ళాను. స్నానం చేసొచ్చేసరికది లేదు. వీడు త్వరత్వరగా వెళ్తున్నాడు అందా ఇంటావిడ.

"నేను వాకిట్లనే కూసున్న... ముందటర్రలకు పోనేలేదు... నేను దొంగను కాదమ్మా... నా జోలె చూడుండ్రి" రాజమల్లు ఎంత మొత్తుకుంటున్నా ఎవరూ వినడంలేదు.

"నువ్వు దొంగవు కాకుంటే గేటు తీసుకొని లోపలికెందుకొచ్చినవు...?"

ఎవరో ఫోన్ చేయగా ఇంటి యజమాని కార్లో వచ్చాడు.

"మంచి మాటతో తీసిన గొలుసియ్యి. లేకుంటే పోలీసులకు పట్టిస్తాం..."

"లేద్దొరా నేను వాకిట్లనే నిల్సున్న దొరా?" మొత్తుకుంటున్నాడు రాజమల్లు. అతని జోలంతా వెతికినా గొలుసు దొరకలేదు. అయినా అతన్ని దొంగనే అంటున్నారు. "వీళ్ళను నమ్మొద్దు... ఎక్కడో దాచుంటాడు. పోలీసులను పిలిస్తే తిక్కకుదురుద్ది"

ఫోన్చేసి పోలీసులను రప్పించారు వాళ్ళు...

రాజమల్లును విపరీతంగా కొట్టి జీపులో వేసుకొని స్టేషన్కు తీసుకెళ్ళారు.

అక్కడా అతని ఒళ్ళు హూనం చేశారు. రాజమల్లు కొడుకులకీ విషయం తెల్సింది. పోలీసుల కాళ్ళావేళ్ళా పడ్డారు. నాలుగువందలు ఖర్చుచేసి తండ్రిని విడిపించారు. (13 వ పేజీ చూడండి)

---

**న్యూజెర్సీ తెలుగు కళాసమితి, రాజాలక్ష్మీ ఫౌండేషన్ (మద్రాసు), 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వార పత్రిక సంయుక్తంగా నిర్వహించిన 1997 కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ.**



# రాజ్యానికి మేలు

క్షేత్ర పురం అనే రాజ్యం మహారాజు మధురవర్మ పాలనలో సుభిక్షంగా వుండేది. ఉన్నట్లుండి రెండు ప్రమాదాలు సంభవించాయి. ఆ రాజ్యానికి అవి ఒకటి కాలుడనే గజదొంగ అరాచకాలు, మరో ఆపద డింభకుడనే రాక్షసుడు. డింభకుడి ఊరి చివరి గుహలో వుంటూ, రాజ్యం లోనికి వచ్చి, ప్రజలను భక్షించే వాడు.

మహారాజు ఈ విషయాలపై ఎంత ప్రయత్నించినా పరిష్కారం కాలేదు.

ఒక రోజు ఒకదుమహారాజునువిజయ రాజు అనే యువకుడు దర్శించి ''మహారాజా! నేను, రాజ్యానికి మేలు చేసే పని చేస్తాను. మన రాజ్యానికి పట్టిన గజదొంగ కాలుడ్ని, రాక్షసుడ్ని హతమారుస్తాను. మీరు 'ఏదైనా' ఇవ్వండి'' అన్నాడు.

మహారాజు అతని మాటలను నమ్మలేదు. కానీ, విజయరాజు మొండికెత్తడంతో, భటులతో ఒక సర్వాన్ని ఒక పెట్టెలో పెట్టించి విజయరాజుకు ఇప్పించాడు.

మిట్ట మధ్యాహ్నం వరకూ రాజ్యంలో కనిపించిన వారి కందరికీ ''మహారాజ నాకు ఈ పెట్టెనిండా వజ్రాలుఇచ్చాడు'' అంటూ విజయరాజు చెప్పాడు. ఆ మాటలు ఆ నోట ఈనోట గజదొంగకు తెలిసింది. కాలుడు మారువేషంతో రాజ్యంలో వుంటూ అన్నీ విషయాలను తెలుసుకుంటుంటాడు.

విజయరాజు వద్దన్న వజ్రాల పెట్టెను కాజేయాలనుకొని, నెమ్మదిగా రాత్రి విజయరాజు ఇంటిని చేరాడు గజ దొంగ. ఇంటి తలుపులు తెరిచే వుండ డంతో ఆనందంగా ఇంట్లో అడుగు పెట్టాడు. దొంగరావడం విజయరాజు గుర్తించాడు. అయినా నిద్రిస్తున్నట్లు నటించాడు. గజదొంగకు వజ్రాల పెట్టె కనిపించింది. నెమ్మదిగా పెట్టెను తీసు కొని ఆనందంతో అక్కడి నుండి కదిలాడు. వెంటనే విజయరాజు లేచి నెమ్మదిగా దొంగను అనుసరించాడు. ఒక గుహ లోనికి దొంగ వెళ్ళాడు. విజయరాజు అది చూచాడు. నవ్వుకుంటూ ఇంటికొచ్చి నిద్రపోయాడు. దొంగ సర్పం కాటుకు గురవుతాడనుకుంటూ నిద్రించాడు.

దొంగ పెట్టె తీసాడు. అంతే! సర్పం కాటుకు గురి అయ్యాడు. మరువాడు ఉదయమే విజయరాజు మహారాజును కలుసుకొని ''రాజ్యం పూర్వభాగంలో వున్న గుహకు భటులను పంపండి. అక్కడ దొంగ శవాన్ని తీసుకొని రమ్మనండి'' అంటూ అంతా వివరించాడు. ఆ తర్వాత మహారాజు అతనిని మెచ్చుకొని కొన్ని విషపు సూదులను విజయరాజుకు ఇచ్చాడు. రాజుకు అతనుతప్పక రాక్షసుడ్ని సంహరిస్తాడని నమ్మకం ఏర్పడింది.

విజయరాజు ఒక బిందె పాలలో విషపు సూదులను వేసి రాజ్యపు పొలిమేర వైపు పోసాగాడు. అంతలో రాజ్యం లోనికి వస్తున్న రాక్షసుడు కనిపించాడు. వెంటనే ''అయ్యా తమరు ఈ పాలను త్రాగి రాజ్యంలో కెళ్లి ప్రజలను తినండి'' అన్నాడు.

రాక్షసుడు బిందె పాలను త్రాగాడు

వెంటనే ఆ రాక్షసుడు భయంకరంగా పెడ బొబ్బలు పెడుతూ విరుచుకు పడిపోయాడు. ప్రాణాలు పోయాయి.

తన తెలివి తేటలతో రాజ్యానికి పట్టిన పీడలను వదిలించినందుకు విజయ రాజును ఘనంగా సత్కరించాడు మధుర వర్మ మహారాజు.

-జి. సురేష్‌కుమార్

# దాహం...

(ముగింపు)

స్టేషన్ బయట నిల్చున్న రాజమల్లు కనుగుడ్ల నిండా నీళ్ళున్నాయి. కడుపునిండా దుఃఖముంది. పిడికెడు మట్టిని చేతిలోకి తీసుకున్నాడు. ఆ కాలనీ దిక్కు చూస్తూ ఎగజల్లాడు.

"అర్తివాళ్ళను కొట్టినూరుకు పుట్టగతులుండయి. నా ఉసురు తలుగకమానది. ఈ పట్నం నాశినమైతది. ఈ బంగ్లాలల్ల దీపం బెట్టకుంటైతది" శపిస్తూ వలవల ఏడుస్తూ వెళ్ళిపోతున్నాడు రాజమల్లు.

ఆ పట్టణవాసులు తమ మూలాలను మరిచిపోయి ధన 'దాహం'తో తపించిపోతున్నట్టుగా రాజమల్లు కళ్ళముందు కదులుతున్నారు.

రాజమల్లు లాంటివాళ్ళ ఉసురు తగలడం వల్లనంటారు కొందరు. అక్కడుద్యోగులు తమ పునాదులనే మరిచిపోవడం వల్లనంటారు మరికొందరు. అక్కడి కార్మికులకు తాము కార్మికులమన్న స్పృహ కొరవడడం వల్లనంటారు మరికొంతమంది. అధికారుల్లోని అవినీతి, పాలకుల నిర్లక్ష్యం కారణమేదైనా కావచ్చు. కర్ణుడి చావుకూ అన్నీ కావచ్చు.

ఆ ఫ్యాక్టరీ సిక్ యూనిట్‌గా మారింది. నాలుగేళ్ళ తర్వాత వచ్చిన ప్రభుత్వం దాన్ని ఖాయిలాపడ్డ పరిశ్రమగా ప్రకటించింది. అప్పట్నుంచి ఉద్యోగుల గుండెల్లో రైల్లు పరుగెత్తుతున్నాయి. కొంతమంది వేరే ఉద్యోగాలను వెతుక్కుంటూ అక్కన్నుంచి వెళ్ళిపోయారు. మరికొందరు వెళ్ళిపోవడానికి ప్రయత్నిస్తున్నారు... ఇప్పుడు చాలా ఇండ్లు ఖాళీగా వున్నాయి. అక్కడున్న వాళ్ళ ముఖాల్లో ఉద్యోగభద్రత గూర్చిన ఆందోళనుంది. ఇప్పుడెవర్ని కదిపినా వర్షించే మేఘాల్లాగే వున్నారు వాళ్ళు.

ఆ ఫ్యాక్టరీ త్వరలోనే మూతపడటానికి సిద్ధంగా వుంది.

ఆనాడు భూదేవి
మొరలను విని
వాసుదేవుడు
సత్య సహితుడై
నరకాసురుణ్ణి
హతమార్చాడు.
ఈనాడు భూదేవి
మొరలను విన్నా
రాజ్యాధినేతలు
నరరూపాసుర సహితులై
సత్య (౦) నే
హతమారుస్తున్నారు.

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**





***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**



**For all your beauty needs:**

Facials, Waxing, Threading, Haircuts
అసలు మేమెందుకు చదువుకోకూడదు ! మేమెందుకు ఉద్యోగాలు చెయ్యకూడదు ! మాకెందుకు సమాన వేతనాలు ఇవ్వరాదు ! మా స్వేచ్ఛ, సమానత్వాలు కాదనడానికి మీరెవ్వరు ! మాపై స్వైర విహారం చెయ్యటానికి మీకెన్ని గుండెలున్నాయి ! బిడ్డల్ని కని, మానవ మనుగడకు మార్గదర్శకులైన మాకు గార్డియన్‌షిప్ ఎందుకివ్వరు ? ఇంటా బయటా చాకిరి చేస్తున్నాం. పిల్లల్ని పెంచుతున్నాం. సంపాదన సాగిస్తున్నాం. ఇన్ని భారాలు మోస్తున్న మేము ఎందుకు అణగి మణిగి ఉండాలి అన్ని ప్రశ్నిస్తున్నారు. మా స్వతంత్ర్య భావాలను అమలు పర్చుకునే హక్కు, మా దేహంపై హక్కు, మా సంపాదనపై హక్కు మాకే ఉండాలనే భావాలు స్త్రీలలో అమితంగా ప్రజ్వరిల్లాయి. అలాగే ఆర్థిక, సాంఘిక సాంస్కృతిక, రాజకీయ, హక్కులు మాకూ సమానంగా వుండాలని వాదిస్తున్నారు. నూటికి సగభాగమైన మాకూ కనీసం 40 శాతం సీట్లు చట్టసభలైన పార్లమెంటులో, అసెంబ్లీలలో ఎందుకు రిజర్వు చెయ్యరు? అంటూ ధ్వజమెత్తుతున్నది ఈనాటి నారీలోకం. అంతేకాదు ఒకప్పుడు కూపస్థ మండూకాల్లా నాలుగు గోడల మధ్య పడివున్న మహిళ ఈనాడు సంగీత సాహిత్య చిత్రలేఖనాలలో అద్భుత ప్రావీణ్యత సాధించింది. ఎవరెస్టు నధిరోహించింది. పైలెట్లుగా వుండి విమానాలు నడుపుతున్నారు. ఎంట్రెన్సు పరీక్షల్లో యువతులే పురోగమిస్తున్నారు. ఈనాటి స్త్రీ సర్వరంగాల్లో పురుషులను మించి అభివృద్ధి పథాల్లో పయనిస్తోంది. (నాటి స్త్రీకి నేటి స్త్రీకి హస్తిమశకాంతర తేడా వుంది) ఈనాటి స్త్రీలు వివిధ రాజకీయ పార్టీల్లో జొరబడి దేశాభ్యుదయం కోసం తమ కర్తవ్యాలను నెరవేరుస్తున్నారు. ఆ దిశలోని పయనమే మధ్య

నిషేధోద్యమం. ఉద్యమం కోసం స్త్రీలంతా తరతమ భేదం లేకుండా పోరాడారు; లాఠీ దెబ్బలు చవిచూచారు; పట్టువీడని రీతిలో దృఢ సంకల్పంతో ప్రభుత్వాన్ని హడలెత్తించి నిషేధాన్ని సాధించారు. అలాగే తెలంగాణా పోరాటంలో, ఆంధ్రోద్యమంలో ముందు నిలిచారు. స్త్రీలపై జరిగే అత్యాచారాలపై ధ్వజమెత్తుతున్నారు. ఆస్తి హక్కును అమలు పరుస్తున్నారు. కులాంతర మతాంతర వివాహాలేకాక ప్రేమ వివాహాలకు అర్హులు చాస్తున్నారు. అసలు బిడ్డల్ని కనాలా వద్దా కంటే ఎందర్ని కనాలి అనే నిర్ణయం మాదే కావాలి. ఎక్కడా ఏ పరిధిలోనూ 'జండరు డిఫరెన్సు' (స్త్రీ పురుష తేడా) ఉండరాదంటూ ఉద్ఘోషిస్తోంది నేటి మహిళాలోకం. ఇలా ఎన్నో రంగాల్లో నేటి మహిళ పురోగతిని సాధించింది.

అయితే ఇక్కడే ఒక విధమైన వైరుధ్యం మనకు గోచరిస్తుంది. ఈ అభివృద్ధి అంతా నాగరికతా లక్షణంగా మనం భావించుకోవాలి. కానీ సాంస్కృతికంగా మన భావాలు మారలేదు. అంటే నాగరికతగా మనం ఈనాడు 20వ శతాబ్దంలో నివసిస్తున్నాం. సాంస్కృతికంగా 16వ శతాబ్దపు భావాలు మన్నింకా వెంటాడుతూనే వున్నాయి. అంటే స్త్రీ రెండవతరగతి వ్యక్తి అనే ఆలోచనలు మన మస్తిష్కాలను విడిచిపోలేదు. ఆ భావాలు ఎల్లెడలా ఇంకా అమల్లో వున్నాయి. ఆఖరికి ఆడవారు సైతం ఆ భావ పరంపరను విడనాడలేని దుస్థితిలో వున్నారనేది నగ్న సత్యం. నాటి స్త్రీ కన్నా నేటి స్త్రీ ఎంతో అభ్యుదయాన్ని సాధించింది కానీ, అది అర్థసత్యం మాత్రమే.

ఇంకా చెప్పాలంటే 50 ఏళ్ళ స్వరాజ్యం తర్వాత కూడా స్త్రీ విద్య 40 శాతాన్ని దాటలేదు. 294 అసెంబ్లీ సీట్లున్న ఆంధ్రలో కేవలం 11 మంది మాత్రమే స్త్రీలున్నారు. 594 పార్లమెంటు సీట్లలో 40 మంది మహిళలు వ్యవస్థ మనది. మంత్రివర్గంలో ఏనాడూ 2 శాతాన్ని మించి లేరు. అదయినా స్త్రీ సంక్షేమ శాఖ మాత్రమే ఇస్తారు. అంతేకాదు గొప్ప పదవుల్ని పురుషులకిచ్చి కేవలం టీచర్లు, ఆయాలు, నర్సులు, టైపిస్టులలాంటి జిలుగు పనులు, కోతలు, నాట్లు లాంటి చికాకు పనులు స్త్రీలచేత చేయించి వారికి తక్కువ జీతాలిస్తారు. సాహిత్యంలో, సినిమాల్లో పురుష దుశ్చర్యలను కీర్తించి ఆడవారిని వారి పాదాలచెంత చేరుస్తారు. ఇంకా పురాణస్త్రీలను, వారి పాతివ్రత్యాన్ని కీర్తిస్తూ స్త్రీలను కించపరుస్తారు. అసలు ఆడవారిని వ్యభిచారిణులను చేసి తమ పబ్బం గడుపుకుంటున్న పురుషులున్న దుష్ట సమాజం కాదా మనది ! కనుక పైకి కనిపించే తళతళలు మేడిపండులాంటివనక తప్పదు. ఈ దుస్థితి మారి సర్వరంగాల్లో సమానత్వం సాధించాలంటే పాతకాలపు ఆచారాలు మారాలి. మహిళాభ్యుదయం కావాలంటే ఆధునిక భావాలు ప్రవేశపెట్టక తప్పదు. ఎవరినీ ఎవ్వరూ కించపరచని సమసమాజం ఆవిర్భవించాలంటే ఈ అసమానత్వాన్ని రూపుమాపి సర్వరంగాల్లో సంపూర్ణ సమానత్వాన్ని సాధించగల భవిష్యత్ మహిళను సృష్టించటానికి ఈనాటి మహిళోద్యమ కార్యకర్తలు సమాయత్తం కావాలి. మున్ముందుగా చట్టసభల్లో 33 శాతం పొంది రాజకీయాధికారాన్ని చేపట్టగలగాలి. ఇంకా కొన్ని సంస్కరణలు చేపట్టాలి. వారు మానవ విలువల ద్వారా అస్తవ్యస్తంగా ఉన్న అవినీతిని, లంచగొండితనాన్ని, ఆశ్రితపక్షపాతాన్ని, కల్తీలను, బ్లాకు మార్కెట్లపై ధ్వజమెత్తి రాజ్యాన్ని సస్యశ్యామలం చేయాలి. ఆపైన సాంఘిక దురాచారాలను చెండాడి, ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది, సాంస్కృతిక పరమైన తేడాలపైన, హెచ్చుతగ్గులపైన స్వైర విహారం చేసి కులమత విద్వేషాలను రూపుమాపి సర్వులకూ తిండి, గుడ్డ, నీడ, విద్య, వైద్యం లాంటివి ఒనగూర్చి, స్త్రీ పురుష సమానత్వాన్ని సాధించటానికి తమ సర్వ శక్తులూ వినియోగించి రేపటి మహిళను, ఆమె భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలి. ఆనాడే అసలైన శాంతి, స్వేచ్ఛా సమానత్వాలు వ్యక్తుల్లో, కుటుంబంలో వర్థిల్లుతాయి. తద్వారా దేశాభ్యుదయం ఒనగూడుతుంది; అదే రేపటి మహిళ బాధ్యత అనక తప్పదు.

## మెఱుపులు.... 23 వ పేజీ తరువాయి

ఒక్కరికి ఏదో మనస్సుకు తట్టుతూనే ఉంటుందిగదా, లేదా, రేడియో, టీవీ, పత్రికలు చెపుతూనే ఉంటాయిగదా.'

'పద్యం' అర్థంకావటం లేదు అని 'అపద్య' రచయితలు అనక్కఱలేదు. అపద్య పదబంధాలు, భావాలు వారికి తెలిసియో తెలియకో చాల క్లిష్టంగా ఉండవచ్చు. చాల రచనలు ఉన్నాయి కూడ. అపద్యంపట్ల కూడ 'అర్థం కావటం' అన్న పదం మౌలికంగా పద్యం 'అర్థం కావటం' తో సమానమే.

చివరిమాట. పద్యంలో ఛందోనిబంధనలుంటాయి. అందుమూలంగా అది విచిత్రంగా, కృత్రిమంగా తయారవుతుంది అనవచ్చు. అలా అనే విమర్శకులకు ఒకటే నివేదన. ప్రతిభగలవాడు వ్రాస్తే పద్యంలో ఈ దుర్గుణాలు ఉండవు. ప్రతిభలేనివాడు పద్యం వ్రాసినా, అపద్యం వ్రాసినా అర్థం చేసుకోవలసిన అవసరం అంతగా ఉండనే ఉండదు.

చదువరి అర్థం చేసుకునే అవకాశం మన పాఠశాలలలో ఉన్న ప్రస్తుత పాఠ్యగ్రంథకార్యక్రమాలు ఎంతో కబళించివేస్తున్నాయి. ఇది మఱొక పెద్ద రాద్ధాంతం. తీగె కదిలిస్తే డొంకంతా కదులుతుంది కనుక, చెప్పి మాత్రం వదలివేస్తున్నాను. మలుపేమీ లేకపోతే, క్రమంగా ఈ వ్యాసశీర్షిక ఇంకా బిగ్గఱగా మ్రోగుతుంది. పద్యరచయితల సందర్భంలో కన్న, పూర్వ కవితా సౌభాగ్యం సందర్భంలో.

ఒక చిన్నసూచన - శ్రీ బేతవోలు రామబ్రహ్మంగారు రచించిన 'పద్యకవితా పరిచయం' అన్న చక్కని పుస్తకం చదివితే, పద్యం అర్థం చేసుకోటమంటే యేమిటో తెలుస్తుంది, అనేక పూర్వకవుల ఉదాహరణాలతో సహా. కేవలం ప్రతిపదార్థం కాదు. కవితాహృదయం కనిపెట్టటం! *****

## ఆనంద దీపావళి... 21 వ పేజీ తరువాయి

ఆ రెండు రోజుల తరువాత మర్నాడు వారిద్దరూ విశ్రాంతిగా గడిపారు. రాత్రి భోజనాలయ్యాక ఇద్దరూ కూర్చుని టి.వి. కార్యక్రమాలు చూస్తుండగా లలితమ్మ ఒక నిశ్చయానికి వచ్చినట్లుగా ఇలా అన్నారు. "నిన్న ఆ పిల్లలందర్నీ చూశాక నాకొక అభిప్రాయం కలిగింది. వారికి సరియైన చదువులేదు. అవకాశాలు కూడా తక్కువే. చదువు ఎంత ముఖ్యమో మనకందరికీ తెలుసు. చదువుకున్న వారు ప్రపంచజ్ఞానం కలిగి, ఏదో ఒక వృత్తివిద్య నేర్చి తమ జీవితాలను సవ్యంగా గడపకల్గుతారు. ఈ విషయంలో వారికి సహాయం చేయాలని నేననుకుంటున్నాను. శని, ఆదివారాలు వారికోసం రెండు మూడు గంటలు కేటాయించి, తెలియని పాఠాలు చెప్పడం, హోంవర్కు చేయించడం చేయగలను. మన అవుట్ హౌస్ ఖాళీగానే ఉంది కదా. అది ఉపయోగించవచ్చును. ఏమంటారు?" అన్న భార్య ఆలోచనను మెచ్చుకుంటూ "చాలామంచి ఆలోచన లలితా. నేను మాత్రం ఏమీ చేయలేననుకున్నావా? నాకు హోమియోపతి వైద్యంతో పరిచయం ఉంది. కొన్ని పుస్తకాలు, అవసరమైన మందులు తెప్పించి మన చుట్టూవున్న వారికి యథాశక్తిగా ఉపయోగపడతాను. ఆపాటి ఖర్చులకు మనం వెనుదీయనవసరం లేదు. ఈ వృద్ధాప్యంలో మనకు మంచి కాలక్షేపం, ఆత్మతృప్తి రెండూ కలుగుతాయి." అంటూండగానే సుధ, మోహన్, పిల్లలు నవ్వుతూ ఇంట్లోకి వచ్చారు. "మీ ఆలోచనలు వింటున్నాం. మీ ఉదారస్వభావాలకు మా జోహార్లు. ఈ విక్రమ దీపావళి అందరికీ ఆనంద దీపావళి" అన్న సుధమాటలకు అందరూ చప్పట్లు కొట్టారు........

# LIVINGSTON PEDIATRICS

**RAMALAKSHMI YERRAMILLI**
**M.D., F.A.A.P.**

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff
(hindi, tamil, telugu and spanish)

# సంగీత శిరోమణి రామస్వామి దీక్షితులు

-- ద్వారం వి.జె. లక్ష్మి, తిరుపతి.

"గాంధర్వం చ కవిత్వం చ
దాతృత్వం బలశాలితా
అభ్యాసేన న లభ్యంతే
చత్వార సహజగుణాః ॥

'సంగీతం', 'కవిత్వం', 'దానగుణం', 'ధృఢత్వం' - ఈ నాలుగు శక్తులూ సహజంగా జన్మతః రావలసిన గుణాలనీ, కేవలం అభ్యాసం వల్ల వచ్చేవి కావని ప్రాచీనులైన మన లాక్షణికులు చెప్పియున్నారు. ఐతే భాగ్యశాలియైన, సుందరమైన మన భారతీయ సంగీత వనంలో వికసించిన వాగ్గేయకార, సంగీతజ్ఞ, లక్షణాకార 'పుష్పాలెన్నో'! ఎందరో మహానుభావుల సంగీత సేవ వలన ఈనాడు మనకు మిగిలిన ప్రపంచ దేశాలన్నింటికంటే ఉత్కృష్టమైన సంగీత రచనలతో నిండియున్న సంగీత ఖజానా ఉంది. వైవిధ్యమైన మార్గాల్లో ఆయా వాగ్గేయకారులు చేసిన సంగీత సేవవల్ల మన జాతి సంపద సుసంపన్నమై, చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది.

సంగీత చరిత్రలోనే అతి పెద్దదైన రచన ఐన అష్టోత్తరశత (108) రాగతాళమాలికలను రచించి, వాసిగాంచిన రామస్వామి దీక్షితుల వర్ధంతి (మహా శివరాత్రి దినం) సందర్భంగా, ఆయన కర్ణాటక సంగీతానికి చేసిన సేవ, శ్రీ వేంకటేశ్వర స్వామివారి కరుణా కటాక్షాలు పొందిన సంఘటనతోబాటు వారి జీవిత విశేషాలను, వారి సంగీత రచనల్లోని ప్రత్యేకతలనూ స్మరించుకుందాం.

**సంగీత కుటుంబం**

తాను స్వయంగా ఉత్తమ స్థాయికి చెందిన వాగ్గేయకారునిగా గుర్తింపు పొందిన రామస్వామి దీక్షితులు తన సత్సంతానం వలన కూడా ఖ్యాతి గాంచిన మహాభాగ్యశాలి. సంగీత త్రిమూర్తులుగా మనం కొలిచే త్యాగరాజస్వామి, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రులలో రెండవ వారైన ముత్తుస్వామి దీక్షితులు (క్రీ.శ. 1776-1835) ను ప్రథమ సుపుత్రుడిగా పొందిన అదృష్టవంతుడైన తండ్రి రామస్వామి దీక్షితులు.

సంగీత వాగ్గేయకారుడైన చిన్న స్వామి దీక్షితులు (క్రీ.శ. 1778-1923) ఈయన రెండవ కుమారుడు. ఈయన రచించిన తోడి రాగంలో 'గానలోల కరుణాలవాల' వంటి కృతులు సుపరిచితాలే.

వయొలిన్ వంటి పాశ్చాత్యవాద్యాన్ని కర్ణాటక సంగీతానికి పరిచయం చేసి, ఆ వాద్యం నేడు సంపాదించుకున్న ప్రాముఖ్యతకి, పొందిన ప్రధాన వాద్య స్థానానికి బీజం వేసిన బాలుస్వామి దీక్షితులు (క్రీ.శ. 1786-1858) కూడా ఈయన సుపుత్రులే. రామస్వామి దీక్షితులు మణలిలో నివసించినప్పుడు జార్జ్ అనే బ్యాండ్ మాస్టర్ వద్దకు తన కుమారుడైన బాలు స్వామిని పంపి, వాయులీన వాదనా విధానాన్ని, ప్రత్యేకతలను నేర్పించారు. కర్ణాటక సంగీత బాణీకి వయొలిన్ వాద్యాన్ని మలచిన ఖ్యాతి, వీరిద్దరికే దక్కుతుంది.

ఈ విధంగా తన బిడ్డలకు కూడా సంగీతమనే ఆస్తిని అందించిన భాగ్యశాలి, రామస్వామి దీక్షితులు. ఈయన కాంచీపురానికి సమీపాన గల, విరించీపురం గ్రామంలో వెంకటేశ్వర దీక్షితులు భాగిరథీ అమ్మ పుణ్యదంపతులకు క్రీ.శ. 1735లో జన్మించారు. కాశ్యపస గోత్రం, ఆపస్తంబ సూత్రానికి చెందిన వడదేశత్తు వడమాల్ అనే తెగలోని తమిళ బ్రాహ్మణుడీయన. దైవానుగ్రహంవల్ల పుట్టుకతోనే ఈయన ఏకసంథాగ్రాహి. తంజావూరుకు చెందిన చౌకమ్ వీరభద్రయ్య తిరువడమరుదూర్‌కు చెందిన వెంకట వైద్యనాథదీక్షితులు వద్ద విద్యనభ్యసించారు. వెంకటమఖి రచించిన 'చతుర్దండి ప్రకాశిక'ను క్షుణ్ణంగా నేర్చుకున్నారు. చిన్నతనంలోనే తెలుగు, తమిళ, సంస్కృత భాషల్లో ప్రావీణ్యం సంపాదించి, సంగీత రచనలను ప్రారంభించారు.

**రచనలు :**

**అష్టోత్తర శత (108) రాగతాళమాలిక**

'నాటకాది విద్యల' అనే 108 వివిధ రాగాలతో, 108 వేర్వేరు తాళాలతో కూర్చబడిన ఒకే ఒక అతిపెద్ద రాగతాళమాలిక ఇది. దీనిని గానం చేయడానికి కనీసం 2 గంటల సమయం పడ్తుంది. ఇందులో ముందుగా సూళాది సప్తతాళాలు, తర్వాత ప్రాచీన 108 తాళాలలోని కొన్నింటితోపాటు లాలి, లక్షణ, శ్రీమత్కీర్తి, అక్షర, కళ, శ్రీ అనే నూతనమైన తాళాలు కూడా ఉపయోగించబడ్డాయి. ఇటువంటి అద్భుతమైన రచన చేసినందుకు వెంకటకృష్ణ ముదలియార్ శ్రీ రామస్వామి దీక్షితులను కనకాభిషేకంతో సన్మానం చేశారు.

**హంసధ్వని రాగ ఆవిష్కరణ**

'చందసేళ' అనే ప్రబంధ రచనతో హంసధ్వని రాగస్వరూపాన్ని ఆవిష్కరించి, దానిని సంగీతలోకంలో వ్యాపింపచేసిన ఘనత రామస్వామి దీక్షితులకే దక్కింది. ఈనాడు జరుగుతున్న సంగీత కచేరీల ముందు భాగంలో హంసధ్వని అతి తరుచుగా విన్పిస్తుందంటే, అతిశయోక్తి కాదేమో!

ఇందులో హంసధ్వని 'ఉపాంగ' రాగమనే లక్షణమూ, శ్రీరంగ ప్రబంధమని కూడా చెప్పబడ్డాయి. జతి శబ్దాలు చాలా ఆకర్షణీయంగా విన్పిస్తాయి. చిన్నదైనది, అందమైనదీ ఈ ప్రబంధ రచన. ఇది మత్య తాళంలో కూర్చబడింది.

**వేగవాహిని రాగంలో మొట్టమొదటి కృతి**

రామస్వామి దీక్షితుల రెండవ కుమారుడైన చిన్నస్వామి దీక్షితులకు కంటిచూపు పోయింది. ఆ సమయంలో వారు తిరుపతికి వెళ్ళి, శ్రీ వేంకటేశ్వరస్వామివారి నమ్ముకొని, కీర్తనం చేస్తూ 48

రాగాలతో కూడిన 'మనసా వేంతరుల' అనే రాగమాలికనూ, 'వేగవాహిని' రాగంలో 'ఇంకా దయరాకున్న' అనే కృతినీ ఆ స్వామిపై రచించి ప్రార్థించగా స్వామి కరుణాకటాక్షాలవల్ల చిన్న స్వామికి పోయిన కంటిచూపు తిరిగి వచ్చింది. ఈ సంఘటనను రామస్వామి దీక్షితుల నిజభక్తికి, భక్త రక్షకుడైన శ్రీ వేంకటేశ్వరస్వామివారి కరుణకు నిదర్శనంగా పేర్కొనవచ్చును.

ఈ సంఘటనలో రామస్వామి దీక్షితులు రచించిన 'ఇంకా దయరాకున్నను' వేగవాహిని రాగంలో మొట్టమొదటి కృతి కావడం 'సంగీతపరంగా మరో విశేషం. ఇందులో పల్లవితోబాటు 3 చరణాలూ, ప్రతి చరణానికి, కొంత మధ్యమ కాలసాహిత్యంతోబాటు అందమైన స్వరసాహిత్యం కూడా ఉండడం ప్రశంసనీయంగా చెప్పుకొనవలసిన రచనా విశేషం. ఈ కృతి సాహిత్యాన్ని పరిశీలిద్దాం.

ఇంకా దయరాకున్నను హరిహరి
యేమని యిక దెలుపుదునయ్యా హరిహరి ॥
పంకేరుహలోచన శేషాచల
భవ్యభవన శ్రీ వేంకటరమణా
కరిరాజేంద్రుడు మకరిచేత పలు
గాసిచెంది నీ శరణాగతియని
మొఱలు బెట్టుచుండగ వేవేగమె
మొసలిద్రుంచి బ్రోవగ లేదా ॥
ధరణీధర నీ దివ్యనామ కీర్తనము
లెప్పుడును సేయుచు పిలువగ
కరుణాకరుడైయును విని
వినములుగాకుండుటకాశ్చర్యమయ్యెడిని
పుట్టుచీకు ధృతరాష్ట్రునిపయి దయ
బొడమి నీదు విశ్వరూప మగపడ
నెట్టన దృష్టులనొసగి భరించిన
నీలమేఘగాత్రుడు గావా.
మట్టుమీరునీ కలికాలంబున
మనుప నీవె ప్రత్యక్ష దైవమని
గట్టిగ నెరనమ్మితి ముమ్మాటికి
కన్నులొసగి మన్ననను బ్రోవగ
అలనాడల ద్రౌపదినా సభలో
అభిమానముగాచుటకై యక్షయ
వలువలొసంగి సంరక్షణజేసిన
వరవెంకట కృష్ణుడు నీవే
సలలితముగ కోరిక లీడేర్చుచు
సద్భక్తుల నెలమిని పాలింపుచు
వెలయుదు విలసల నతిమేలు
మంగతో వేదవేద్య వెంకట రమణా యిటు.

**హిందోళ వసంతరాగంలో మొట్టమొదటి చౌకకాలవర్ణం**

అపురూపమైన హిందోళ వసంతరాగంలో రూపకతాళంలో మొట్టమొదటి చౌకకాలవర్ణం రచించిన ఖ్యాతి కూడా రామస్వామి దీక్షితులకే దక్కుతుంది.

'వలచి వచ్చునానుర
వడిగా నన్నే యేలరా
వెలయు శ్రీపురవాసా
విరవసంత త్యాగేశా ॥

ఈ వర్ణం యొక్క సాహిత్యం వల్ల 'త్యాగేశ' అనే ముద్రతో కూడా రామస్వామి దీక్షితులు రచనలు చేసినట్టు దృఢంగా ఋజువౌతున్నది.

**హిందోళ రాగంలోని ప్రాచీన అటతాళ వర్ణం**

హిందోళరాగంలో మొట్టమొదటి అటతాళవర్ణాన్ని ముక్తాయి స్వరం, ఎత్తుగడ స్వరాలకు సాహిత్యం లేకుండా రచించారు రామస్వామి దీక్షితులు.

'రమ్మనవే త్యాగరాజస్వామినేడు
కొమ్మా మనవి చేకొవే
కోరినదిచ్చేనే - మనసు తెలిసినవాడే ॥

పై సాహిత్యాన్నిబట్టి రామస్వామి దీక్షితులు 'త్యాగరాజ' ముద్రతో కూడా కొన్ని రచనలు చేసినట్లు తెలుస్తున్నది.

**అరుదైన సామూహిక రచన**

'సామినిన్నే' అనే శ్రీరంజని రాగ ఆదితాళవర్ణంలో ఉత్తరాంగంలోని నాలుగు ఎత్తుగడ స్వరాలూ వరుసగా రామస్వామి దీక్షితులు, శ్యామాశాస్త్రి, చిన్నస్వామి దీక్షితులు, ముత్తుస్వామి దీక్షితులచే ఒక్కొక్కటి చొప్పున రచింపబడడం చాలా అపురూపమైన సంఘటనగా చెప్పుకోవచ్చును.

సామి నిన్నేకోరి చాల మరులుకొన్నదిరా !
కామితార్థములొసగి దేవర కమలానగర విహార ।
తామసమిక సేయకు మ్రొక్కేర !
త్యాగరాజ దయాసాగర శ్రీ
నిశాకరుండిదె కిరణాలయ
మరి విరోధముగ బానుప
మనోజ వేదనలన్ విరాలికొని
బలిమిన్‌సదా కలయన్ దలచి ॥

**చిట్ట స్వరాలు**

1. సారెకు రామామణికి సరియిమ్ మహింనను
**- రామస్వామి దీక్షితులు**

2. ఓర్పుగల నేర్పరులలోనను మేలు మేలనగ నెరతనముగల
**- శ్యామాశాస్త్రి**

3. స్వాంతనమున భ్రాంతి గొనౌకాంతనిను కాంతుడనన్ యెలమిన్ వలచె
**- చిన్నస్వామిదీక్షితులు**

4. నీ స్వభావ సాదరముల్ యోగ్యమౌననుచున్ సదా
నిదానములు చాల వినోదములగాక మానిని బూని

--ముత్తుస్వామి దీక్షితులు

పై వర్ణంలో 'త్యాగరాజ' ముద్రాడినట్లు తెలుస్తోంది.

**అందమైన ప్రాసలతో రచనలు**

వాశివా శివా శివా యనుచును
వర్ణింప రారా జనులార ॥

ఈశు సకల జగదీశు జ్ఞానాంబి
కేశు కాళహస్తీశు నామములే ॥

హరహర పురహర శంకర గంగా
ధర శశిశేఖర సాంబసదాశివ
కరిచర్మాంబరధర పరమేశ్వర
చిరతరమూర్త్యగు శివనామములే ॥

ఫాలవిలోచన పార్వతి రమణా
కాలకాలపంకేరుహ చరణత్రి
శూలధర దేవ కాశి విభూషణ
బాలాత్రిపురాంబికేశు నామములే ॥
పంచాక్షరమై పంచలింగమై
పంచపాపముల వెంకట కృష్ణ దేవుని
వరసఖుడనతగు శివనామములే ॥

'వా శివా శివా శివా యనుచును' అనే పై శహనరాగ ఆదితాళ కృతి అందమైన ప్రాసలతో కూర్చబడింది. దీనిని రామస్వామి దీక్షితులు శ్రీ కాళహస్తీశుని స్తుతిగా రచించారు.

'శంభోజగదీశ పాహిమాం' అనే శంకరాభరణం రాగంలోని ఆదితాళ కృతి కూడా ఇటువంటిదే.

**'సవ్య - అపసవ్య' పద్ధతిలో (వికటకవిలా)**
**ఒకేవిధంగా ధ్వనించే కృతి**

ఈ కృతిలో ప్రతి ఆవర్తంలో స్వరం, సాహిత్యం రెండువైపుల నుండీ ఒకేలా ధ్వనిస్తాయి. ఇది 'సంగీత రచన చరిత్ర' లోనే విశేషమైన విషయం. 'సారస నయన సరసా' అనే కృతి గంగాతరంగిణి రాగం తిశ్ర ఏకతాళంలో ఈ ప్రక్రియ కనబడుతుంది.

**తిరువీధుల మంగళవాద్య 'ఉత్సవ పద్ధతి'**

తిరువారూరులో దేవాలయ ఊరేగింపులో వాయించవలసిన రాగాల వర్ణన వరుసక్రమ పద్ధతిని తన ఆగమశాస్త్ర పరిజ్ఞానంతో రామస్వామి దీక్షితులు ప్రవేశపెట్టారు. ఈ వరుస క్రమమే నేటికీ అమలులో ఉంది.

**దేవీ ఉపాసన - తరతరాల సంప్రదాయం**

రామస్వామి దీక్షితుల పూర్వీకులంతా దేవీ ఉపాసన సంప్రదాయంగా కలిగినవారు. యజ్ఞయాగాదులు నిర్వహించినవారు. రామస్వామి దీక్షితులూ, వారి తరువాత తరాలవారు కూడా దేవీ ఉపాసననూ, అమ్మవారిపరంగా ఎన్నో సంగీత రచనలనూ చేసినవారే.

శ్యామాశాస్త్రులవారూ రామస్వామి దీక్షితులవారూ కూడా అమ్మవారిని 'సహోదరి'గా స్తుతించిన కీర్తనను గమనిద్దాం.

ఆనందభైరవి రాగకృతి
అంబా నీ శరణము జొచ్చితి ఆదరింపవమ్మా॥
శంబరవైరిని బ్రతికించిన శివశాంభవీ త్రిపురసుందరీ ఓ జగ ॥

సకలలోక జననీ నీవని
సదా నిన్ను నేకోరితిని
ప్రకటమైన నీ మహిమలు ఎంటిని
పరంజ్యోతివి నిను పొడగంటిని ॥జగదంబా॥
చక్కని బంగారు బొమ్మా నీ
చరణములే నమ్మితినమ్మా
గ్రక్కున మానవులు గైకొమ్మా
గంగాధరుకొమ్మా మా యమ్మా ॥జగదంబా॥
వేరె దైవములను యిలను
వేమరు వేడగలేను
ఏరశక్తియై వెలసియున్నావు
వెంకటకృష్ణ సహోదరి యనుచును ॥జగదంబా॥

సంగీతపరంగా 'పపానినిస' అనే ప్రయోగం ఆనందభైరవి రాగంలో ప్రప్రథమంగా ఈ రచనలోనే కనబడడం విశేషంగా చెప్పుకొనవచ్చును.

**ముద్ర**

రామస్వామి దీక్షితులు 'వెంకటకృష్ణ', 'త్యాగేశ', 'త్యాగరాజ' ముద్రలతో రచనలు చేశారు.

ఎన్నో విశిష్టమైన రచనల ద్వారా సంగీతలోకంలో మంచి వాగ్గేయకారునిగా గుర్తింపు పొందిన రామస్వామి దీక్షితులు తన కుమారులకు కూడా సంగీత సంపదను వారసత్వంగా పంచి ఇచ్చిన భాగ్యశాలి. ఈయనకు తన కుమారులతరంలోనే కాక తరువాతి....... తన మనుమల తరంలో కూడా సంగీతసేవ చేసుకునే అదృష్టం కలిగింది. 'సంగీత సంప్రదాయ ప్రదర్శిని' వంటి అమూల్యమైన గ్రంథాన్ని రచించి, ఎన్నో సంగీత విషయాలను, సంగీతజ్ఞుల, లక్షణకారుల జీవిత విశేషాలను, వాగ్గేయకారుల రచనలనూ భావితరాలవారి కోసం భద్రపరిచి, అందించిన శ్రీ సుబ్బరామ దీక్షితులు వీరి మనుమడే.

మహాశివరాత్రి పర్వదినాన క్రీ.శ. 1835వ సంవత్సరంలో భగవదైక్యం చెందిన ధన్యజీవి రామస్వామి దీక్షితులు. ఆయన సంగీత ప్రపంచంలో, భారతజాతి సంస్కృతీ చరిత్రలో కూడా చిరస్మరణీయుడు.

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



**What is ICPC?**

It is a psychiatric outpatient facility which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

**Feel the difference!**

Crisis stabilization.
We have a 24 hour answering service in the event of an emergency.
Referral Services
Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

## Services

**CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC**
**PSYCHIATRIC EVALUATION**
**&**
**PHARMACOLOGICAL MANAGEMENT**

**TREATMENTS/THERAPY**

**OBSESSIVE COMPULSIVE**
**MANIAC DEPRESSIVE(BIPOLAR)**
**PHOBIAS**
**PANIC DISORDERS**
**GENERALIZED ANXIETY**
**POST-TRAUMATIC**
**POSTPARTUM DEPRESSION**
**AFFECTIVE DISORDERS**
**ALZHEIMER/DEMENTIA**

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.Drtopatient.com/Drsrao

Srinivasa K. Rao M.D.
Psychiatry
**Immediate Care Psychiatric Center**
24R Hill Road
Parsippany, NJ 07054

## కృతజ్ఞతాంజలి (Thanksgiving)

నిరుపమానమగు నీ కృపాళతకు
నిత్యవందనము హే ప్రభో!
పరమపావన, చరాచరానన
అపార ప్రేమావతార, హే ప్రభో! ''నిరుప

తనువునొసగి, తలితండ్రులనొసంగి,
చనవుగల సతీసుతులనొసంగి
జననమరణ సంసారమొసంగి,
తను తరించు సత్పథంబు నొసంగిన ''నిరుప''

ధనము నొసగి, నవధాన్యములొసంగి
తనది కాదనే తత్వమొసంగి
నిను కనుగొన సాధనరంగంబై
తనరు నీ జగజ్జాలమొసంగిన ''నిరుప''

మనసునొసగి, అభిమానమొసంగి
మనసు నెరిగికొను మర్మమొసంగి
వినయమొసగి, ధర్మభీతియు నొసంగి
అనయ రాజశేఖరుని బ్రోచుకో! ''నిరుప''

Eternal salutations Oh Lord!
For the incomparable generosity of yours
Holiest of the holiest, witness of the movable and immovable
You are endless love-incarnate, Oh Lord

You gave me this body, these parents
And affectionate wife and children you gave
This life of births and deaths and yet you
Showed the true pathway to self-salvation.

You gave me the wealth and the nine grains and yet
You gave the philosophy that "all this is not mine"
You gave this world around us only for me to
Find out that it's after all your playground.

Mind and self-respect you gave and
The ability to unravel the secrets of the mind
Bestowed the humility and fear of the law
And protect me, this Rajasekhara, Oh Lord!

1930-40 మధ్యలో వినయాశ్రమంలో (రచన అనామధేయం)
ఈ పాట నేర్చుకొని, నా చిన్నప్పుడు నాకు పాడి వినిపించిన
శ్రీ బలివాడ మృత్యుంజయరావు గారి జ్ఞాపకార్థం ఈ చక్కటి
పాటను వెలుగులోకి తేవాలని ..... సన్యాసి

## నీతి సాహ్నసి - చాణక్య సూక్తులు

సంకలనం, తెలుగు సేత:
డా. రామవరపు శరత్ బాబు, డా. శ్రీమతి శారదాపూర్ణ శొంఠి

ఖలత్వం నోపేయాత్
దుర్మార్గమును సహింపతగదు.

ద్వయోరపీర్ష్యతోః జిలాధీభావం కుర్వీత
ఇద్దరు విభేదములతోనున్నప్పుడు ద్వైధీభావము నవలంబించవలెను
వ్యసనముల వలన అనర్థములు

నవ్యసన పరస్య కార్యావాప్తిః
దుర్వ్యసనములు కలవానికి కార్యసిద్ధికాదు

ఇన్ద్రియవశవర్తీ చతురఙ్గవానపి వినశ్యతి
ఇన్ద్రియ నిగ్రహములేనివాడు చతురంగ సైన్యమున్నను నశించును

నాస్తికార్య ద్యూత ప్రవృత్తస్య
జూదరికి కార్యసిద్ధి కలుగనేరదు

మృగయాపరస్య ధర్మార్థావినశ్యతః
వేట వ్యసనియైనరాజు ధర్మార్థములకు చెడును

అర్థేషణా న వ్యసనేషు గణ్యతే
సంపదపై ఇచ్ఛ వ్యసనము కానేరదు

నకామాసక్తస్య కార్యానుష్ఠానమ్
కామాసక్తుడు కార్యమునునుష్ఠింపజాలడు

అగ్నిదాహాదపి విశిష్టం వాక్పారుష్యమ్
నిష్ఠురోక్తులు మండుచున్న అగ్నికంటె బలవత్తరములు
పాలకులకు సలహాలు

దణ్డపారుష్యాత్ సర్వజన ద్వేష్యోభవతి
శిక్షాస్మృతి మిక్కిలి కఠినమైనచో అందరిచే ద్వేషింపబడును

అర్థతోషిణం శ్రీః పరిత్యజతి
సంపదతో సంతుష్టినొందినచో అభ్యున్నతి కలుగనేరదు

అమిత్రో దణ్డనీత్యామాయత్తః
రాజనీతిచే శత్రువును వశపఱచు కొనవలయును

దణ్డనీతి మధితిష్ఠన్ ప్రజాః సంరక్షతి ॥
దండనీతిని అనుష్ఠిస్తూ రాజు ప్రజలను రక్షించును.

---

''శీలసంపదలు మహావృక్షాలలాంటివి. నీతి దాని నీడ.''

– లింకన్

''మనిషికి కాలు, చెయ్యి లాంటిది డబ్బు. వాడితే వాడాలి లేదా పోగొట్టుకోవాలి.''

– హెన్రీ ఫోర్డ్

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ**

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.

Dr. VAIDEHI JONNA HAS SPECIAL TRAINING IN ADOLESECENT GYNECOLOGY

*Dedicated & Experienced Associates*

**DR. KALPANA REDDY KONDA, DR. VAIDEHI JONNA**
**&**
**DR. RAVI CHENNAPRAGADA**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**

**(732) 752-8442**

**2 D Auer Court**
**Willamsburg Commons**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours). Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

New Procudures for Advertising in Matrimonials:
For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue.

**Coding: 1st ltr: Male/Female; Next two digits : Year, Next two : Month of first ad. Next three: ID; Next digit: No. of times.**

**F00041273:** Seeking match for a 20 yrs. old girl, BE (Civil), Telugu Brahmin, 5', lives in India from brahmin boys. Please call (410) 435-0578 or write to S.P. Allamaraju, 6209 York Rd. Baltimore, MD 21212 for details.

**F00041283:** Seeking a match for a 26 yr. old innocent divorcee, MBA (Systems Management including computer programming) pursuing Ph.D. in management in SK. University, Anantapur. Preferably Kammas, Please call 011 91 8554 24567 with details and ask for Nagaraj.

**F00101291:** Request proposals from well-settled Hindu professionals for my sister, 34/5'4"/charming, a computer consultant on H1 status. Please contact Dr. Rao Ivaturi, at (812) 299-8646 or email: iivaturi@excite.com

**M00071022:** Seeking alliance from slim and good looking Arya Vysya Software Professionals for a good looking groom 27 yrs., 5'5" working on H1 visa as software professional. Please contact (973) 394-0830 (H)/(201) 888 7838 (cell)

## దీపావళి దీపాలు

దీపావళి దీపావళి
దీపావళి దీపాలు

శ్రీ పరుపై చిందించిన
చాపాలీ దీపాలు
పాపాలకు వేల్పులవియు
కోపాలీ దీపాలు

ఆపలేని పసినవ్వుల
రూపాలీ దీపాలు
చేపలేని గోమాతల
పాపలె యీ దీపాలు

మాపట సూరుడు దాచిన
తాపాలీ దీపాలు
శాపవిముక్తాశా ని
క్షేపాలీ దీపాలు

వేమూరి వేంకట రామనాథం
**Piscataway, NJ**

పరు =- శత్రువు, నరకాసురుడు
పాప = కంటిపాప ,మాపట = రాత్రి
శాప... దీపాలు = శాపము నుండి
తుదినందిన ఆశల నిధానములు

## ఎలారా నీదరి చేరేది

ఎలారా నీదరి చేరేదీ
ఎలారా నీ దరి చేరేదీ
ఎలారా .......... ॥ ఎలారా ॥

కాళ్లా వేళ్లా బడినగానీ
కరుణయె రాదేలా ..... ॥ ఎలారా ॥

పూజలు వ్రతములు, పుణ్యకర్మలూ
పుట్టి ఎరుగనైతీ
తపమూజపమూ దానధర్మములు
తలుపనైన లేదే ....... ॥ ఎలారా ॥

తనుమనధనమూ దారాసుతులూ
దారి కడ్డై నిలచిరిరా ......
ముందు కొక్క అడుగిడలేనీ
బందిగనైతినిరా .... ॥ ఎలారా ॥

- మంత్రవాది శ్రీరామమూర్తి
Edison, N.J.

**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 TAYLOR RUN, HOLMDEL, NJ 07733
(732) 957-0404
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: __________ __________
(Dr./Mr./Mrs./Ms.) Last Name First Name

SPOUSE: __________ __________
(Dr./Mr./Mrs./Ms.) Last Name First Name

SPOUSE: __________ __________
(Dr./Mr./Mrs./Ms.) Maiden Last Name Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________
Number Street Apartment No.
__________
City State/Zipcode

PHONE: __________ __________
Home (Member) Office (Member)
__________ __________
E-Mail Office Phone (Spouse)

OCCUPATION: __________ __________
Member Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

**MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year**
**CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL**

**Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Mr. Thoga Viswam, 826 Inman Ave., Edison, NJ 08820**

**Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.**

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. *US post office do not redirect bulk mail.* When it is returned to us, it costs $0.50 each time. *Please send us your new address everytime you move promptly.*

Effective Date:__________

Name:__________

New Adress: Street:__________

City, State, Zip:__________

Phone & E -Mail:__________

Old Address: Street:__________

City, State, Zip:__________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated

# సాహిత్యంలో జాబిలి వర్ణన

దూపాటి శేషుకుమారాచార్యులు,
ఖమ్మం

ప్రబంధ కావ్యాలలో స్త్రీలను వర్ణించేవారు వారి ముఖాన్ని, కళ్లను, పెదాలను, అలాగే శృంగార భరితంగా వర్ణించేవారు. అదేవిధంగా స్త్రీ ముఖాన్ని అందమైన జాబిలితో పోల్చేవారు. మనిషి జీవితంలో కష్టసుఖాలు ఎలా వస్తూ పోతుంటాయో చంద్రుడు వస్తాడు. రాను రాను మాయమవుతాడు. దీనినే అమావాస్య, పౌర్ణమిలుగా వర్ణిస్తారు.

ప్రియుడు దూరమైనప్పుడు ఆ స్త్రీ పడే ఆవేదనను, విరహాన్ని తగ్గించేదే జాబిల్లి, వెన్నెల. పండువెన్నెల వెండిరంగులో ఉంటుంది. తెలుగు పద్యరచనలలో ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చేవారు.

జాబిల్లిపై పెద్ద పెద్ద పద్యాల మొదలు సామాన్య వచన కవితల వరకు వ్రాయబడ్డాయి. చిన్నపిల్లలకు పిట్టకథలుగా చెప్పేవారు. చంద్రుణ్ని కాపలాకాస్తూ చెట్టు కింద లాంతరు పట్టుకొని పేదరాసి పెద్దమ్మ ఉండేదని చెప్పేవారు. కాని మానవుడు మొట్టమొదటిసారిగా చంద్రుడిపై కాలుమోపి ఇది నిజం కాదని నిరూపించాడు.

మనకు పగలు వెలుతురును, వేడిని సూర్యుడు ప్రసాదిస్తే ఆ వేడిని చల్లార్చడానికి చంద్రుడు ఉదయిస్తాడు. సూర్యుడు అతి భయంకరంగా మండే గోళం. అదే చంద్రుడు చల్లని ప్రశాంతత చేకూర్చే గోళం.

పగలు వెలుతురునిచ్చి ఇంటికి వెళ్తూ చంద్రోదయాన్ని ఆహ్వానిస్తాడు. దానిని వసుచరిత్రలో ఆ - 4, ప-16 లో ఇలా వర్ణించాడు.

"హరి దంభోరుహలోచనల్ గగన రంగాభోగ రంగత్తమో
భరవే పద్యము నొయ్య నొయ్య సడలింపన్ రాత్రి శైలూషికిన్
వరుసన్ మౌక్తికి పట్టముల్ నిటలమున్ వక్త్రంబునం దోచెను
హరిణాంకాకృత వోల్చె రేకయి సగంబై బింబమై తూర్పునన్"

తూర్పు భాగాన ఉదయించిన సూర్యుడు అస్తమయమైన తర్వాత వచ్చే చంద్రోదయం ఎలా వుందంటే

గగనమనే నాటక రంగస్థలంలో కొందరు స్త్రీలు (అప్సరసలు) రాత్రియను నర్తకికి ముందుంచిన తెరను కొద్దికొద్దిగా తొలగించగా మొదట కిరీటము తర్వాత ఫాలభాగం, కనురెప్పలు కన్పించి పూర్తి నర్తకి కన్పిస్తుంది. అదేరకంగా చంద్రుడు రేకుగాను, అర్ధవృత్తాకారంగా కన్పించి తర్వాత పూర్తి చంద్రబింబం కన్పిస్తుంది. అట్లా చంద్రుడి అర్ధవృత్తం, పూర్తి వృత్తం కన్పిస్తుంది.

ఉదయించిన చంద్రుడు, వెన్నెల ఎలా వుంటుంది. పారిజాతాపహరణంలో ముక్కు తిమ్మన ఇట్లా వర్ణించాడు.

విరహులమై సోకి వేడియౌ వెన్నెలఁ
బచ్చి వెన్నెల నులి వెచ్చచేసి
కలువ పుప్పొళ్లచేఁ గసట్టైన వెన్నెల
వలిప వెన్నెలలోన వడచి తేర్చి
చంద్రకాంతపు నీట జాలైన వెన్నెల
ముదురు వెన్నెల జుట్టుఁబదను చేసి
సతులమై పూఁతంబిసాళించు వెన్నెల
పసుపు వెన్నెల రసాయనము గూర్చి
చిగురు విలుకాని జాతర సేయఁబూని
కొలయు సాములు నందఱ గూడబెట్టి
వంతుగలయంగ బువ్వంపు బంతి విందు
పెట్టి రెలమిఁజకోరంపు బేరటాండ్రు

*(పారిజాతాపహరణం) ఆ 2-ప 49*

ఈ పద్యంలో చకోర పక్షులు వెన్నెలను ఆస్వాదించాయని వర్ణించాడు.

విరహమయమైన వేడెక్కిన వెన్నెలను, పచ్చి వెన్నెలను కల్పి గోరువెచ్చగునట్లు చేసి, కలువ పుప్పొడిలో నల్లబడిన, గట్టిపడిన వెన్నెల పానీయం మామూలు పానీయంతో చేర్చి వడగట్టి జుట్టుకోవడానికి వీలైనట్లుగా గట్టి వెన్నెలను, మెత్తటి వెన్నెలను మేళవించి పల్చగా చేసుకొని చకోర పక్షులు త్రాగాయట.

ముక్కు తిమ్మన గారు ఈ పద్యాలను కదళీపాకంలో రాశారు. మానవుడు పదార్థాలను నాల్గురకాల ఆహారపదార్థాలుగా విభజించాడు. వాటిలో భక్ష్య, భోజ్య, లేహ్య, పానీయాలుగా తిమ్మన వీటన్నిటిని మేళవించి పక్షులు ఏరకంగా స్వీకరిస్తాయో చెప్పాడు.

పై దాన్ని ముక్కు తిమ్మన పారిజాతాపహరణ గ్రంథంలో ఎంతో చక్కగా వర్ణించాడు. వెన్నెలనే ఆహారంగా చేసుకొనే పక్షులు కూడా ఉన్నాయి. వాటినే చకోర పక్షులు అంటారు. ఈ పక్షులు చంద్రోదయం గురించి నిరీక్షిస్తుంటాయి. ప్రతి స్త్రీ నవరసాలను పోషించగలదు. ప్రబంధ కవులు సూర్యోదయం గురించి, సూర్యాస్తమయం గురించి వర్ణించినట్లుగా చంద్రోదయ, చంద్రాస్తమయం గురించి చక్కగా వర్ణించారు.

వసు చరిత్రలో ఆ 3-ప 53 లో పెద్దన ఇలా వర్ణించాడు.

"పాటనసేయు ముంగురులు పైబడి శీర్షపటీర పంకలా
లాటకమై దరస్మిత విలాసపుఁజంద్రిక సోకి వాడుటం
దేట దొఁలంగి విన్ననగు నానగ మొయన మాసి చంద్రుడో
పాటలగంధి వ్రాలెనదె భాను రుచిందనకందు మీరగన్

పౌరాణిక గ్రంథాలలో ప్రముఖమైనదయిన భాగవతంలో కూడ గోపికలతో యమునాతీరంలో విహరించే సమయంలో కూడా పోతన్నగారు చక్కగా వర్ణించారు.

ఇకపోతే ప్రబంధ కవుల దగ్గరనుంచి ఆధునికకవుల దగ్గరకు వద్దాం. వెన్నెల గురించి ప్రముఖ రచయితలు సామాన్య మానవునికి అర్థమయ్యేలా చక్కని కవితలు, పాటలు, జానపద గేయాల ట్రైపులో వ్రాశారు. అలా వ్రాసినవారిలో సముద్రాల, దేవులపల్లి కృష్ణశాస్త్రిగారినుండి కరుణశ్రీ, గద్దరు మొదలైనవారు.

సినిమాల విషయానికొస్తే

"పగలే వెన్నెల జగమే ఊయల" అని రాశారు. సి.నా.రె. అయితే ప్రేక్షకులకు ఆ భావం అర్థం కాక పగలే వెన్నెల కాయడం ఏమిటని విమర్శలు చేశారు. మరోకవి, ఆడవాళ్ల జడను అమావాస్య చీకటిగాను, జడలోని మల్లెలను, ఆవిడనవ్వును విరిసిన మల్లెలు గాను, వెన్నెలగాను వర్ణించాడు.

గద్దరు గారయితే ఒరేయి రిక్షాలో చెల్లెలు ప్రేమను, అనురాగాన్ని విరిసిన పండు వెన్నెలతో పోల్చాడు. ప్రియురాలి అల్లరిని "జాబిల్లితో చెప్పనా" అని చక్కగా వ్రాస్తే నందమూరి గారు చక్కగా నటించారు.

పాలలో కన్పించిన చంద్రుణ్ని చూసి చవితి నాడు అపనిందల పాలై తర్వాత సత్యభామను చేకొన్న కృష్ణుడి కథలు కూడ వ్రాయబడ్డాయి. చంద్రుడివల్ల నష్టమేకాక లాభం కూడ పొందాడు శ్రీకృష్ణుడు.

చిన్న పిల్లలకు "చందమామ రావే జాబిల్లి రావే కొండెక్కి రావే గోగిపూలు తేవే" అనే పాటను తల్లులు పాడుతూ చందమామను చూపిస్తూ గోరుముద్దలు తినిపించి పిల్లల మారామును పోగొట్టేవారు. దీనిని అన్నమాచార్యులు వర్ణించారు.

రామాయణంలో శ్రీరాముడు మారాం చేస్తే చందమామ కావాలనే దాంతో మంత్రిగారి ఆలోచన ప్రకారం అద్దంలో చందమామను చూపించి మారాము తగ్గించినట్లు చెప్పబడింది. వెన్నెల, ఉషస్సు గురించి అష్టావధానాలలో, శతావధానాలలో చిత్ర విచిత్ర ప్రశ్నలు వేసేవారు. శివుడు చందమామను చివరకు తన జటాజూటంలో బంధించాడు. అయినా ఆయన వెండిలాంటి వెన్నెలను కురిపించక మానలేదు. ఆధునిక కవులు పూలకు చంద్రుడు అంటే చాలా ఇష్టమని దాశరథి గారు ఓ సినీ పాటలో "కలువకు చంద్రుడు ఎంతో దూరం కమలానికి సూర్యుడు మరీ దూరం" అని వర్ణించాడు. ●

## సందేశ గీతం

ఆడపిల్ల లేని ఇల్లు పువ్వులేని కొమ్మ
గిలిగింతలు పెట్టినా నవ్వరాని అమ్మ
నట్టింట్లో నడయాడే రూపం
పుట్టింటా మెట్టినింట మంగళమణిదీపం

మీ తాతకు ఆడపిల్ల మీ అమ్మ
ఆమె పుట్టకుంటే నీకేదీ జన్మ ?
అత్తామామా కన్న ఆడపిల్ల కాదా ?
నీ ఇంటికి నడిచొచ్చిన పరిమళాల రెమ్మ

క్షేత్రమే లేకుంటే విత్తు మొలుస్తుందా ?
నింగి ఒక్కటే ఉంటే వృష్టి కురుస్తుందా ?
అంతా రాత్రే అయితే సంధ్య తొంగిచూస్తుందా ?
పూవులేని తుమ్మెదతో సృష్టి నిలుస్తుందా ?

- దూసి ధర్మారావు
**Srikakulam, AP**


**Usha Avva, M.D.**

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA

**DOMESTIC & INTERNATIONAL AIR TICKETS**



**AMTRAK TICKETS & VACATIONS**



GOLF VACATIONS

**HOTEL & CAR RESERVATIONS**

**VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE**

**DREAM CRUISES TO FIT EVERY BUDGET**

SKI PACKAGES



**VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES**

**SPECIAL GROUP RATES**

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

**FOR YOUR CONVENIENCE WE ARE OPEN**

**MONDAY THROUGH FRIDAY**
**9AM – 6PM**

**THURSDAY 9AM-- 8PM**
**SATURDAY 8.30AM-3.00PM**

1329 PRINCE RODGERS AVENUE
(ACROSS BRIDGEWATER COMMONS)
BRIDGEWATER
NEW JERSEY 08807

**PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990**

---

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొద్దంను సంప్రదించండి.

## లాలిపాట

లాలీ లాలీ! లాలమ్మ లాలీ!
లాలీ లాలీ! లాలమ్మ లాలీ!
మురిపాల మాబాబు (పాప) నిద్దరోతుంటే
గండు కోయిల పాడే కమ్మనీ లాలీ
|| లాలీ ||

కలికి చిలకలకొలికి కదిలేటి వేళా
పంచవన్నెల చిలక పాడేటి లాలీ
|| లాలీ ||

బుడిబుడి అడుగుల్ల నడిచేటి వేళా
కౌసల్య పాడేటి శ్రీరామలాలీ
|| లాలీ ||

చిన్నారి పలుకుల్ల వెన్న పంచంగా
వెన్నదొంగకు పాడే యశోదలాలీ
|| లాలీ ||

చిరుసవ్వడికి బెదురుచూపు చూడంగ
అన్నమయ్య పాడే వెజన్న లాలీ
|| లాలీ ||

గోరుముద్దలనెల్ల కొసరి తినిపించంగ
చందమామా పాడే వెన్నెల్ల లాలీ
|| లాలీ ||

మురిపాల మారాజు ముత్యాలరేడు
వరహాల మా తండ్రికి వజ్రాల లాలీ
|| లాలీ ||

(ఆధునిక నాగరికతా వేగానికి లాలిపాటలు, జోలపుచ్చడాలు ఎక్కడో కొట్టుకపోయాయి. బేబీకేర్ సెంటర్లు, టేప్‌రికార్డర్లే లాలి, జోలపాడుతున్నాయి. మాతృత్వం మచ్చుకైనా కన్పించడంలేదు. గుర్తుచేయడానికి ఈ లాలిపాట).

- శేషం సుప్రసన్నాచార్యులు

**Husnabad, AP**

---

సిగరెట్టు కాల్చుకోవచ్చా?' అని. అడిగాడు శంకర్రావు బస్ కండక్టర్ని.

'కాల్చకూడదు, పొగత్రాగరాదు - అనేబోర్డు ఎదురుగా కనబడటం లేదూ?' - ధీమాగా పలికాడు కండక్టరు.

'కాల్చుకోవచ్చునేమోనని' అంటూ సాగదీశాడు శంకర్రావు.

'కూడదు'

'అయితే, యిన్ని సిగరెట్టు పీకెలు ఎలా వచ్చాయి?'

'వారెవరూ నన్ను అడగలేదు'

—ఆర్ నందనరావు
తుని

---

## 'సొలేరియం'

భారతితో భాషణలో
దొర్లింది ఒక
భాషేతర పదం (అన్యభాషా)
బరువైన దేమీకాదు
సరసమైనదే
"సొలేరియం"
తోటి తెలుగుపడతి
.......... మధురరాగాల
కవయిత్రి
........... మల్లెలమాధవి
కట్టించుకొన్నది
ఇంటి వెనుకగానొక
ఇంపైన మందిరం

ప్రకృతి అందాలతో
పరవశించిపోతూ
పుస్తక ప్రపంచంలో
పడతి మనసు
పరుగులు తీయటానికి
పదిలంగా కట్టించుకొన్న
అందాల గాజుగోళం

వనసీమల గమనిస్తూ
వినువీధిని వీక్షిస్తూ
విహాయసంలో విహరిస్తూ
వింతవింత కవితలుగా
పొంగి పారు పదములతో
ప్రపంచపు పోకడలను
వర్ణించ వీలుగా
కట్టించు కొన్న
కవనాల మందిరం

ఎలనాగకే పరిమితం
మగవారికి లేదు ప్రవేశం

కవితలు వ్రాసే వనిత
యీ సుప్రభకూ
(ఉంది ఒక)
ఇంపైన సోలేరియం.
ఒకటుందని
ఇప్పుడే తలపుకు వచ్చింది

కారులో పయనిస్తూ

కన్నుల పండుగ జేసే
ప్రకృతిని గమనిస్తూ
ఊహలలో విహరిస్తూ
కవితలల్లుకొనే
యీ కలికిని
విశాల విశ్వమంతా ఒక
వింతైన సొలేరియం

పులకరింపజేసే
ప్రకృతి అంతా
పరభ్రమించే పఠనాలయం
పలుకులంజెలి దేవాలయం.
పరిణతి ఉందా లేదా
యని ప్రశ్నించదు
జ్ఞానివా అజ్ఞానివా
అని తర్కించదు
ప్రపంచపు పోకడలు
తెలియక పోయినా
పొరపాటున గూడ
పరిహసించదు నిరసించదు

స్పందించే హృదయం
ఉంటే - అందరికీ
చూపిస్తుందది
వింతలనెన్నో
కురిపిస్తుందది
కవితలనెన్నో
వ్రాసే ఓపిక ఉంటే
నింపేస్తుంది
పుటలను ఎన్నో

కులికే చిలుకలు
పిలిచే పులుగులు
ఊగే తరువులు
సాగే మొయిలులు
ఆడే నెమళ్ళు
పాడే వెదుళ్లు
ఎగిరే పక్షులు
దుమికే జింకలు

ఉరుకులతో ఏరులు
పరుగులతో కారులు

కలువలతో కొలనులు
నగవులతో సుమములు
ఎదురుగా భానుడు
తుపరగా వానలు
ఎత్తుగా కొండలు
మత్తుగా ఊహలు

చూడ కనులుంటే
వ్రాయ కలముంటే
ఊగు మనసుంటే
తోడు పలుకుంటే

ఈ విశాలవిశ్వం
అంతా ఒక
రివాల్వింగ్
సోలేరియం కమ్
టెర్రేరియం !
అని అన్పిస్తుంది నాకు
కాదంటారా? అంటే
ఊరుకొంటారా
యీ కవితల వనితలు?

- సుప్రభ

---

## చిత్రము

అక్షరము పుట్టేటి చోట
అచ్చముగ నీవుండుటెరిగి
అక్షరము పలికేటి నేనూ
అక్షరుడ నిన్నెరుగ లేకుంటి!
చిత్రమిది యెట్టిదో చెప్పవేమంటి?
వేరైన తెరవున్న వెలిబుచ్చవేమంటి?
ఊహ పుట్టేటి చోట
ఉనికి నీదంచు తెలిసి
ఊహలూహించు నేనెమొ
ఊహింపలేకుంటి నిన్ను
చిత్రమిది యెట్టిదో చెప్పవేమంటి?
వేరైన తెరవున్న వెలిబుచ్చవేమంటి?
ప్రాణమ్ము కదిలేటి చోట
పదిలముగ నీవుండుటెరిగి
ప్రాణధారిని నేనెమొ
ప్రాణమూలము నిన్ను పట్టిలేకుంటి
చిత్రమిది యెట్టిదో చెప్పవేమంటి?
వేరైన తెరవున్న వెలిబుచ్చవేమంటి?

- విశ్వనాథ అచ్యుతదేవరాయలు

**Los Angeles, CA**

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

Williamsburg Commons
2C Auer Court
East Brunswick, NJ 08816
**(732) 390-0211**

&

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU

# American Express Financial Advisors Inc.

## Personal Financial Advice offered in the area of:

1. Estate Planning
2. Asset Management
3. Tax Management

Call today to arrange for a complimentary consultation to discuss your situation.
*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU**
61 South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS ®
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

Member ASTA American Society of Travel Agents

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**
**Email: shanthitravel@hotmail.com**



**New Office in Hyderabad, India**
**U.S. Tours & Travels, 102 Lalbungalow**
**Ameerpet, Hyderabad - 500 016, India**
**P: (040) 332 4943, email: ustt1@aol.com**
**Shashidhar Srikonda, Managing Director**

AUTHORIZED AGENT FOR AIR INDIA,
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY, COURTEOUS & FULLY COMPUTERIZED SERVICE

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**Hours**
Mon - Fri: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative